VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

నంపుటి 19 సంచిక 2] విజయవాడ 21—3—1969 శుక్రవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" సర్క్యులేషన్ పెంపుదల
ఉద్యమం సందర్భంగా ఫిబ్రవరి 15 నుండి మార్చి 31 వరకు
"విశాలాంధ్ర" చందా ప్రత్యేక తగ్గింపు రేట్లు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 40–00	....	రు. 55–00
6 నెలలకు	20–00	....	28–00
3 నెలలకు	11–00	....	14–00
నెలకు	3–75	....	5–00



ఫోన్ నెం. 6322

మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రి రాజా నరేష్‌సింగ్ రాజీనామా

యస్. వి. డి. కి పలువురు సభ్యులు సలాం: శాసనసభను రద్దుచేయమని గవర్నర్‌కు శ్రీ సింగ్ సిఫార్సు

భోపాల్, మార్చి 20

మధ్యప్రదేశ్ ఐక్యసంఘటననుంచి పెద్దఎత్తున పార్టీ ఫిరాయింపులు ప్రారంభమవడంతో, వారంరోజులక్రితం ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారంచేసిన సంయుక్త విధాయకి దళ్ క్రొత్త నాయకుడు సారంగగఢ్ రాజా నరేష్ చంద్రసింగ్ నిన్న తమ పదవికి రాజీనామా చేశారు.

రాజా నరేష్‌సింగ్ తమ రాజీనామా పత్రాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డికి నిన్న అర్ధరాత్రి సమర్పించారు. మధ్యంతర ఎన్నికలు జరిపే నిమిత్తం శాసనసభను రద్దుచేయవలసి ఆయన సూచించారు.

రాజానరేష్‌సింగ్ సమర్పించిన రెండు పేజీల రాజీనామా పత్రాన్ని గవర్నర్ నిశితంగా పరిశీలిస్తున్నట్టు రాజభవన్‌లోని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

గవర్నర్‌కు తమ అంతిమ నిర్ణయం తెలియజేసే నిమిత్తం రాజానరేష్‌సింగ్, న్యాయ శాఖ మంత్రి శ్రీ బ్రిజిలాల్‌వర్మ, ఎస్.వి.డి నాయకురాలు రాజమాతతోనూ రాజభవన్‌కు వచ్చారు.

దీనికి కొద్దిగంటల ముందు గవర్నరుతో ప్రత్యేకంగా సంభాషించిన అనంతరం శ్రీ నరేష్‌సింగ్ పత్రికావిలేకర్లతో మాట్లాడుతూ బడ్జెట్ సమావేశం ప్రారంభ్ అయిన అనంతరం తిరిగి ఈ రోజు ప్రారంభం కానున్న అసెంబ్లీలో తాను బలాబలాలు తేల్చుకోవడానికి సిద్ధంగానే వున్నానని పేర్కొన్నారు. మొన్న తన మంత్రివర్గంలో ముగ్గురు మంత్రులు ప్రమాణస్వీకారం చేశారని ఆయన పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్‌లో శీఘ్రగతిన మారుతున్న రాజకీయ స్వరూపంగూర్చి కేంద్రనాయకులతో చర్చలు జరిపే నిమిత్తం రాజా నరేష్‌సింగ్, రాష్ట్ర అసెంబ్లీ పార్టీ అధ్యక్షుడు శ్రీ డి. పి. మిశ్రా త్వరలో ఢిల్లీ వెళ్ళనున్నారని తెలుస్తోంది:

ఎస్. వి. డి. లో కాంగ్రెసు సభ్యులు పెద్ద మొత్తున జేరడంవల్ల అధికారం కోల్పోయిన కాంగ్రెసు పార్టీ గత పదిరోజులనుంచి సంఖ్యాబలం పుంజుకొనడంతో తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు జరుపుతోంది.

రాజభవన్‌లో గతరాత్రి ఎస్. వి. డి. నాయకురాలు రాజమాత విజయరాజే సింధియా పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ, రాష్ట్ర అసెంబ్లీలో ఎస్. వి. డి మెజారిటీ కోల్పోయినా ఐక్యసంఘటన విచ్ఛిన్నం కాకుండా కొనసాగగలదని తెలియజేశారు.

ప్రస్తుత అస్థిర, పార్టీ ఫిరాయింపుల ఫలితంగా ముఖ్యమంత్రి రాజీనామాచేస్తూ, రాష్ట్ర అసెంబ్లీనికూడా రద్దు చేయాలని సూచించారని ఆమె పేర్కొన్నారు.

ఎస్. వి. డి. నుంచి జరుగుతున్న ఫిరాయింపులవల్ల రాజమాత తీవ్రవిచారం వ్యక్తపరుస్తూ, ఎస్. వి. డి. మంత్రివర్గానికి 20 నెలలపాటు నాయకత్వం వహించిన శ్రీ గోవిందనారాయణ్‌సింగ్ కూడా తిరిగి కాంగ్రెసులో చేరడం అత్యంత శోచనీయం అన్నారు.

ముఖ్యమంత్రి చేసిన సిఫార్సుల పట్ల

[మిగతా 2 వ పేజీలో]

శాసనసభ వాయిదా

భోపాల్, మార్చి 20

బడ్జెట్ సమావేశం జరుగుతుండగా వాయిదాపడిన మధ్యప్రదేశ్ శాసనసభ తిరిగి ఈ రోజు ఉదయం 11 గంటలకు ప్రారంభం కావడంతోనే స్పీకర్ శ్రీ కె. సి. పాండే సభను ఈ నెల 26 వ తేదీవరకు వాయిదా వేశారు.

స్పీకర్ ఈ విషయం ప్రకటించడంతోనే కాంగ్రెసు సభ్యులు కేకలు వేశారు. దీనికి ప్రతిగా ఎస్. వి. డి. సభ్యులు తిరిగి కేకలు వేశారు.

కొత్తగా ఏర్పడ్డ ప్రోగ్రెసివ్ శాసనసభ పార్టీ నాయకుడు శ్రీ ఆర్. సి. దూబె బెంచీ ఎక్కి నినాదాలు చేశారు.

ఈ ప్రోగ్రెసివ్ పార్టీతో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెసు ప్రతిపాదించింది.

కాంగ్రెసు సభ్యుల కేకలకు ప్రతిగా, అసెంబ్లీని రద్దుచేయాలని ఎస్. వి. డి. సభ్యులు డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

అసెంబ్లీ ప్రారంభించగానే అధికార పక్షాన న్యాయశాఖ మంత్రి శ్రీ బ్రిజిలాల్ వర్మ మాత్రమే వున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ రాజా నరేష్‌సింగ్, రాజమాత కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ నాయకుడు శ్రీ డి. పి. మిశ్రా అసెంబ్లీకి హాజరు కాలేదు.

గతరాత్రి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ నరేష్‌చంద్రసింగ్ ఈ రోజు ఉదయం తిరిగి గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డితో సంభాషణజరుపుతూ వున్నారు.

గవర్నర్ తన రాజీనామాను అంగీకరించారని, ఆదర్శ ప్రభుత్వ ముఖ్యమంత్రిగా వ్యవహరించమని కోరారని శ్రీ సింగ్ పత్రికా విలేకర్లకు తెలియచేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు?

న్యూఢిల్లీ, మార్చి 20

శాసనసభను రద్దు గావించని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంగాని, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంగాని ఈ నెల 26 వ తేదీన మధ్య ప్రదేశ్‌లో ఏర్పడుతుంది.

మెజారిటీగావున్న కాంగ్రెస్‌ను గవర్నర్ ఆహ్వానిస్తాడని ఇక్కడ కేంద్ర నాయకత్వం భావిస్తున్నది.

రేపే ప్రారంభం

రాజస్థాన్ శాసన సభ్యుల నిరవధిక ధర్నా

జైపూర్, మార్చి 20

రేపటి ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన అనంతరం శాసనసభ బయట నిరవధికంగా ధర్నా జరుపుటకు రాజస్థాన్ శాసన సభలోని ప్రతిపక్షాలు తీర్మానించుకున్నాయి

1967 మార్చి 7 వ తేదీన జైపూర్‌లో జరిగిన పోలీసు కాల్పులపై జరిగిన కమీషన్ యిచ్చిన నివేదిక ప్రచురం చర్చకుతీసుకుంటానని ప్రభుత్వం హామీ యివ్వనంతవరకూ ఈ ధర్నా జరుగుతుంది.

రేపటి వరకూ ప్రభుత్వం నిర్ణయమేమిటో తెలుసుకునేందుకు వేచివుంటామని, న్యాయ కమిషన్ యిచ్చిన నివేదికనుకూడా ప్రభుత్వం అమోదించనిచో యికమిగిలిన ప్రత్యామ్నాయ మార్గం ధర్నాయేనని ప్రతిపక్ష పార్టీల నాయకుడు శ్రీ లక్ష్మణ్ సింగ్ అన్నారు.

బీహార్ శాసనసభ సుండి

ప్రతిపక్షాల వాకౌట్

మూజువాణి ఓటుతో అవిశ్వాస తీర్మానం ఓటమి

పాట్నా, మార్చి 20

ప్రతిపక్ష సభ్యులంతా సభనుండి వాకౌట్ చేసిన 20 నిమిషాల అనంతరం బీహార్ శాసనసభలో శ్రీ హరిహర సింగ్ నాయకత్వాన గల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపాదింపబడిన అవిశ్వాస తీర్మానం నేడు మూజువాణి ఓటుతో వీగిపోయింది.

అవిశ్వాస తీర్మానంపై జరిగే చర్చల్లో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ చంద్రశేఖర్ సింగ్‌కు స్పీకర్ అనుమతియివ్వ నిరాకరించినందుకు నిరసనగా ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

అనంతరం అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ తీసుకోబడింది,

రెండు గంటల పాటు చర్చ జరిగిన అనంతరం అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చకు సమాధాన మివ్వాల్సిందిగా ముఖ్యమంత్రి శ్రీ హరిహర సింగ్‌కు స్పీకర్ తెలుపగానే ప్రతిపక్షాలు నినాదాలు తెలిపాయి.

మంత్రివర్గంలో రామ్‌ఫర్ రాజా చేర్పికపై కాంగ్రెస్ పార్టీలో వున్న అభిప్రాయ భేదాల ప్రస్తావన చేస్తూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం శాసనసభ్యుల ప్రయోజనాల నిమిత్తమా లేక ప్రజల యోగక్షేమాల నిమిత్తమా అని ఎస్. ఎస్. పి. సభ్యులు శ్రీ రామానంద తివారీ ప్రశ్నించారు.

కృష్ణా గోదావరి జలాల సమస్య

రాష్ట్ర ప్రభుత్వ వైఖరి

హైదరాబాదు, మార్చి 20

కృష్ణా, గోదావరి నీటి పంపకం విషయంలో 1951 లో జరిగిన ఒప్పందమే కొనసాగాలని కేంద్ర నీటి పారుదల శాఖామంత్రి డాక్టరు కె ఎల్. రావుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాసిన లేఖలో పునరుద్ఘాటించినట్లు నేడు ఇక్కడ పత్రికలవారికి ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ సమస్యపై మధ్య వర్తిత్వం వహిస్తానని ఉపప్రధాని శ్రీ మురార్జీ అమోదించినట్లు పత్రికల్లో వచ్చిన వార్తపై ఆయన వ్యాఖ్యానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించిందని అన్నారు.

తిరిగి చర్చలుజరగాలని సమ్ముల్లను కోరిన పక్షంలో చర్చలు జరుపుతామని ఆయన అన్నారు.

ఖమ్మం జిల్లాలో రాగి నిక్షేపాలు

హైదరాబాదు, మార్చి 20

గుంటూరు జిల్లాలోని అగ్నిగుండాలలో లభించిన రాగి ఖనిజంకన్నా ఖమ్మం జిల్లాలోని మైలారంలో లభించిన ఖనిజంలో 2 శాతం ఎక్కువ రాగి వున్నట్లు అధికార వర్గాలద్వారా తెలియ వచ్చింది.

ఈ ప్రాంతాన్ని సవివరంగా భారత భూగర్భశాఖ సర్వే చేస్తున్నది. పెద్దఎత్తున ఖనిజం లభించనిచో ఆర్థికంగా ఎంత లాభదాయకంగా వుంటుందో నిర్ణయించడం కష్టం.

అగ్నిగుండాలలో ప్రాథమిక స్థాయిలో జరిగిన అన్వేషణ ఆశాజనకంగానే వుంది. అయితే అక్కడ లభించే ఖనిజంలో రాగి శాతం నిర్ధారణకై భూగర్భశాఖ చేసిన డ్రిల్లింగ్ పని సరిగాలేదని అమెరికా నిపుణుల కేంద్ర గనుల మంత్రిత్వ శాఖకు వ్రాసినట్లు తెలియవచ్చింది.

1966–67 లో అగ్నిగుండాల ఉత్తర భాగంలోని ప్రాంతంలో 300 చదరపు కిలోమీటర్లు వైశాల్యంలో భూగర్భశాఖ సవివరంగా పరిశీలన జరిపింది. బండలమొట్టు సీసం రాగి నిధుల ప్రాంతంలోనూ పాపాయి హాలెం సీసం నిధుల ప్రాంతంలోనూ 1000 మీటర్ల డ్రిల్లింగ్ పని జరిగింది.

బండలమొట్టులో 600మీటర్ల భూగర్భంలో విస్తారమైన సీసం నిధులు కనుగొనబడ్డాయి. యిపి 450 మీటర్ల లోతువరకు లభిస్తాయని నిర్ణయించ బడింది.

మొత్తం అగ్నిగుండాల ప్రాంతంలో 119.2 లక్షల టన్నుల ముడిసీసం, 63850 లక్షల టన్నుల ముడిరాగి, లభిస్తుందని అందులో 7.48 లక్షల సీసం, 1.05 లక్షల టన్నుల రాగి వుంటుందని అంచనా.

వినియోగించిన విద్యుత్‌పైననే ఛార్జి

వర్షాభావ ప్రాంతాల్లో వ్యవసాయ బావులకు

హైదరాదాదు, మార్చి 20

వర్షాభావప్రాంతాల్లో బావులుఎండిపోయిన చోట్ల విద్యుత్శక్తి ఎంతవినియోగిస్తే అంతకే బిల్లు చెయ్యాలనీ, సాంవత్సరిక కనీస హామీలో బకాయిలను 1969 జులై 1వ తేదీకి వాయిదా వెయ్యాలనీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ విద్యుత్‌బోర్డు ఉత్తరువు చేసింది.

దరఖాస్తు దారుల బావులను, ఆప్రాంత అసిస్టెంట్ ఇంజనీరు పరిశీలించినఅనంతరం యీ రాయితీ యివ్వాలనీ కూడా బోర్డు ఆదేశించింది.

తమ బావులు ఎండిపోయిన దృష్ట్యా వార్షిక కనీస హామీని గురించి పట్టు బట్టక విద్యుత్ వినియోగించుకున్న విద్యుత్తు ఖర్చులను మాత్రమే వసూలు చెయ్యాలని వ్యవసాయ వినియోగదార్లు రాయదారం వెళ్ళడంతో, ప్రభుత్వంపై భర్యను ఉపక్రమించింది.

శాసనసభ బడ్జెటు సమావేశంలో పలువురు ప్రతిపక్ష సభ్యులు తెచ్చిన సానుభూతి తీర్మానానికి మంత్రి వాగ్దానం చేశారు.

రాజమండ్రి, మార్చి 20

తూర్పు గోదావరిజిల్లా వంగలపూడిలో గత రాత్రి సుమారు అగ్ని ప్రమాదం జరిగి 11 కాపురాలు ఇండ్లు దగ్ధం అయినాయి 100 మందిప్రజలు నిరాశ్రయులయ్యారు.

లోటు రాష్ట్రాలకు సాయం లభించదు

రాజ్యసభలో శ్రీ మురార్జీ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 20

లోటు బడ్జెటు సమర్పించిన రాష్ట్రాలకు రిజర్వుబ్యాంకు గానీ, ఆర్థిక కమిషన్‌గానీ, సహాయం యివ్వబోదని బడ్జెటుపై జరిగిన నాలుగు రోజుల సాధారణ చర్చకు సమాధానమిస్తూ నేడు రాజ్యసభలో ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయి హెచ్చరించారు.

రాష్ట్రాలకు కేంద్రం సహాయం చేయటం లేదనటం "అభూతకల్పన" అని ఆయన ఆరోపించారు.

రాష్ట్రాలకు అదనపు అధికారాలు కల్పించేందుకు రాజ్యాంగాన్ని మార్పు చేయాలని వచ్చినసూచనను ఆయన తిరస్కరిస్తూప్రస్తుతమున్న రాజ్యాంగ పరిధిలో వనరులు అన్ని రాష్ట్రాలకు సరినమానంగా పంచబడుతున్నాయనీ, దీన రాష్ట్రాలకు అవకాశం లేకుండా ధనికరాష్ట్రాలు యింకా వనరులను చేజిక్కించుకొనే అవకాశం లేదని ఆయన అన్నారు.

ప్రస్తుతమున్న వనరులను పూర్తి గా వినియోగించుకునేందుకు రాష్ట్రాలుముందుకురావడంలేదనీ రాష్ట్రాలకు కేంద్రంకన్నా ఓటర్ల గురించి ఎక్కువ పట్టింపు వున్నదని ఆయన అన్నారు.

80 నిమిషాలుచేసిన ప్రసంగంలో ఆయన పంచదారపై వేసిన ఎక్సైజు లెవీని పునః పరిశీలించేందుకు నిరాకరించారు. ఎరువులపై వన్నువిధింపు సక్రమైనదేనని అయితే దీనిపై వచ్చిన విమర్శల దృష్ట్యా కేంద్ర మంత్రి మండలి తిరిగి పరిశీలించి ఒక నిర్ణయానికి వస్తుందని ఆయన అన్నారు.

తక్కువ ఆదాయ వర్గాలవారి పైననే ఎక్కువవన్ను భారం వేశారన్న విషయాన్ని కూడా ఆయన ఖండించారు.

రు. 250 కోట్ల లోటు బడ్జెటు సమర్పించడం తప్పనిసరి అయిందని రక్షణ వ్యయం తగ్గించడానికి వీలులేదని ఆయన అన్నారు.

ప్రణాళికలకు పూర్తిగా స్వస్తి చెప్పడం జరిగిందని వచ్చిన విమర్శపై ఆయన గత మూడు సంవత్సరాలుగా వున్న అసాధారణ పరిస్థితి మూలంగా వార్షిక ప్రణాళికలు తప్పనిసరి అయినవనీ, వనరుల అంచనా లేకుండా అట్టి పరిస్థితుల్లో పంచవర్ష ప్రణాళికను రూపొందించడం "ఆత్మ హత్యా సదృశ్యమని" అన్నారు.

ప్రస్తుత వార్షిక ప్రణాళికన్నా 1967–70 సంవత్సరపు ప్రణాళికకు రు. 93కోట్లుఎక్కువ పుండగవదని ఆయన అన్నారు.

ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ రంగం కొద్దిమంది చేతుల్లో జమ్మర్యవంతమైపోయిందని, ప్రజలు బంగారాన్ని తులాలలోకాకుండా పౌండ్లలో కొంటున్నారని విన్నానని, అందువల్ల పంపుసెట్లు, ఎరువులు, వ్యవసాయసంబంధపై పన్నువేయటం జరిగిందని, వ్యవసాయ రంగంపై పెట్టుబడికి ఇవన్నీ అవసరమని ఆయన చెప్పారు.

కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని సవరించాలని కోరుతున్నాయనీ రాజ్యాంగాన్ని సవరించే బలమున్న పక్షంలో తమకేమి అభ్యంతరం లేదని అన్నారు.

రాజ్యాంగాన్ని సవరించే బలం మీకు వున్నదా? అని శ్రీ చంద్రశేఖరన్ (సి. ఎస్. పి.) వెంటనే ప్రశ్నించారు.

రాజ్యాంగాన్ని సవరించేంత మూజాన మంచి ఫలితాలు వస్తాయని తనకు నమ్మకం లేదని మురార్జీ జవాబు చెప్పారు.

బెంగాల్ శాసన సభ ఆమోదం

కలకత్తా, మార్చి 18

పశ్చిమ బెంగాల్ శాసనసభ నేడు గవర్నరు ప్రసంగంపై అభినందన తీర్మానాన్ని మూజువాణి ఓటింగుతో ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ విభజనపై శ్రీ కె. వి. రంగారెడ్డి మోజు

హైదరాబాద్, మార్చి 20

తెలంగాణాకు ప్రత్యేకరాష్ట్ర ప్రతిపత్తి రానిదే తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని నిరోధించడం సాధ్యంకాదని ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడిక్కడి ఒక ప్రకటనలో తెలిపారు.

ఆయన 2 వేల పదాలతోకూడిన ప్రకటనను విడుదల చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతమున్న పరిస్థితిలో రాష్ట్రాన్ని తెలంగాణా, ఆంధ్ర రెండు రాష్ట్రాలుగా విభజించడం మినహా మరో మార్గంలేదని అన్నారు.

ఆంధ్రులు మెజారిటీగా ఉండటంవలన, మంత్రివర్గంలో తెలంగాణా మంత్రులు మెజారిటీగా ఉన్నప్పటికీ వారు ఆంధ్రుల వాంఛలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నందున తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని నిరోధించడం సాధ్యంకాదని అన్నారు.

తెలంగాణా వ్యక్తి ముఖ్య మంత్రి అనప్పటికీ ఆంధ్రులకు దయాదాక్షిణ్యాలపై వ్యవహరించవలసి వస్తుందని ఆ ప్రకటనలో చెప్పారు.

సమస్యా పరిష్కారంలో ఇంకా ఆలస్యం జరిగితే పరిస్థితి తీవ్రతరమవుతుందని, పరస్పర ద్వేషాలు పెరుగుతాయని అంటూ, ఆంధ్రప్రదేశ్ విభజనకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన కర్తవ్యం ముఖ్య మంత్రిపై నున్నదని చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికై ఎవరో కొద్దిమంది మాత్రమే ఆందోళన చేస్తున్నారని అనడం సమంజసం కాదు. ప్రభుత్వానికి అతి సన్నిహితులుగా వ్యవహరిస్తున్న కొద్దిమంది తెలంగాణావారు మినహా మిగతావారంతా ఆందోళనచేస్తున్నారనేది వాస్తవం. ఈ వాస్తవాన్ని గుర్తించాలి అని ఆయన అన్నారు.

న్యాయసమ్మతమైన హక్కులకై పోరాడుతున్న తెలంగాణా ప్రజలపై దమనకాండ సాగిస్తున్నారని. శాంతియుతంగా సత్యాగ్రహం సాగిస్తున్నవారిపై కాల్పులు జరపడం, తప్పుడుకేసులు పెడుతున్నారని, వేలాదిమందిని అరెస్టుచేస్తున్నారని. అమానుషంగా నిర్వీర్యవిధానాన్ని అమలు జరుపుతున్నారని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణాకు స్వయం ప్రతిపత్తి

శ్రీ కొండా లక్ష్మణ్ సూచన

హైదరాబాదు, మార్చి 20

రాష్ట్రంలో ఏర్పడిన సంక్షోభ పరిష్కారానికిగాను తెలంగాణాకు "ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి" కల్గించాలని కోరే ప్రతిపాదనతో రాష్ట్ర సమాచార శాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ఈ రోజు ఢిల్లీ వెళుతున్నారు.

తాను ప్రత్యేక తెలంగాణాకు వ్యతిరేకమనీ, అయితే తెలంగాణా రక్షణల అమలుకు కేవలం హామీలుగాక యింకా గట్టి చర్యలు అవసరమని ఆయన పత్రికలవారితో అన్నారు.

ప్రస్తుతం వున్న ఒప్పందాలు విఫలం అయినందున తానిప్పుడు కొత్త ప్రతిపాదన చేస్తున్నానని అన్నారు.

శ్రీ కొండా అక్కణ్ణోపాటు, ప్రాంతీయ కమిటీ చైర్మన్ శ్రీ జె. చొక్కారావు కూడా ఢిల్లీ వెళుతున్నారు.

రాష్ట్ర సమైక్యతను కాపాడేందుకు రాజకీయ పరిష్కార మార్గంకనుగొనవలసిన అవసరాన్ని ప్రధాన మంత్రికి వివరించేందుకు ప్రయత్నిస్తామని శ్రీ లక్ష్మణ్ అన్నారు.

కోర్కెల సాధనకు ప్రత్యక్ష కార్యాచరణ

రాష్ట్రప్రభుత్వ సంస్థలలోని యూనియన్ల నిర్ణయం

హైదరాదాదు, మార్చి 20

న్యాయ సమ్మతమైన కోర్కెల సాధనకు ఈ నెల 23 నుండి 26 వరకు ప్రభుత్వ సంస్థలలోని యూనియన్లు అయిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రెస్‌వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్‌యూనియన్, పి. డబ్లు. డి. వర్క్‌షాప్ వర్కర్స్ యూనియన్, మ్యూజిక్ కార్పొరేషన్ సిబ్బంది మరియు వర్కర్స్ యూనియన్‌లు ప్రత్యక్ష కార్యాచరణకు అమలుజరపాలని తీర్మానించాయి.

ఐక్యంగా పోరాడి కోర్కెల సాధనకు సాధించుకోవాలని ప్రభుత్వోద్యోగులందరినీ ఈ యూనియన్లు కోరాయి.

ప్రత్యక్ష కార్యాచరణలో భాగంగా 22 వ తేదీన తాము పనిచేసే ఆఫీసుల ముందు ప్రదర్శనలు జరుపుతామనీ, 25, 26 తేదీలలో రాష్ట్ర సచివాలయం ముందు నిరాహార దీక్ష జరుగుతుందని తెలియచేయబడింది.

డాక్టరు రాజబహద్దుర్‌గౌడ్, శ్రీ పి. లక్ష్మీదాస్ (హైదరాబాద్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు) శ్రీ అప్పారావు రాయ్ నేతల ప్రకటన విడుదల చేశారు. అందులో ఈ క్రింది విధంగా వుంది.

కనుపర్తిపల్యం సమస్య ప్రభుత్వోద్యోగులలో ఆందోళన కలిగిస్తున్నది. ప్రభుత్వం కనుపర్తిపల్యాన్ని ఒక చేయలో యిస్తూ మరో చేయితో తీసుకుంటున్నది. కనుపర్తిపల్యంలో పెరిగిన ధరలతో జీవనం కష్టమవుతున్నది. కనుపర్తిపల్యంలో వున్న వ్యత్యాసాలను తొలగించాలని పి. డబ్లు. డి. వర్క్‌షాప్, హైవేస్, సీటీపార్టుల ఉద్యోగ సిబ్బంది చేస్తున్న డిమాండ్ యింకా ఎటూ తేలని స్థితిలో వుంది.

1969 ఆగస్టుతరువాత వేతనాల పునర్వ్యవస్థీకరణ సమస్యను పరిశీలిస్తామని శాసన మండలిలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన నిరాశాజనకంగావుంది అని వారు పేర్కొన్నారు.

జాతి విపక్ష నిర్మూలన దినం

మార్చి 21 న పాటింపు

న్యూఢిల్లీ, మార్చి 20

జాతి విపక్ష నిర్మూలన దినంగా మార్చి 21 ని పాటిస్తారు.

అన్ని రూపాల్లో వున్న జాతివిపక్షతను తొలగించేందుకు దోహదం చేసే విధంగా పశ్చిమదేశాలలోనూ స్థాయిని మూర్తీభావక చర్యల నిమిత్తం ఈ పాటింపు జరుగుతుందని నేడు యిక్కడ విడుదలైన ఐ. రా. స. ప్రకటనలో వుంది.

జాతి, రంగు, తెగల నిమిత్తం లేకుండా సర్వ విధాల సరిసమాన స్వేచ్ఛ అనుభవించే విధంగా ఈ దినం ప్రధాన కర్తలు తీసుకునేందుకు ప్రత్యేక అవకాశాలను కల్గిస్తుందని ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి ఈసందర్భంగా పంపిన సందేశంలో వుంది.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం ప్రారంభం

హైదరాబాద్, మార్చి 20

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం నేడు ఇక్కడ ప్రారంభమైంది. సమావేశానికి 70 మందికి పైగా సభ్యులు హాజరైనారు.

అధ్యక్షవర్గానికి శ్రీ యుతులు బద్దం ఎల్లారెడ్డి, పంకు అప్పారావు, సదాశివన్ ఎన్నికైనారు.

రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై సమితి చర్చను ప్రారంభించింది.

మనెక్షా నియామకం

భారత సర్వసైన్యాధిపతిగా

న్యూఢిల్లీ, మార్చి 20

భారత సర్వ సైన్యాధిపతి జనరల్ కుమార్‌మంగళమ్ స్థానంలో ఈస్టర్న్ కమాండ్ ఇన్‌ఛార్జిగా వున్న లెఫ్టినెంట్ జనరల్ మనెక్షా నియమితులైనారు.

వచ్చే జూన్ 8 వ తేదీన అయన ఆ పదవిని స్వీకరిస్తారని నేడు అధికారయుతంగా ప్రకటించబడింది.

బ్రిటిష్ సైన్యంచే అంగోలాస్వాధీనం

అంగోలా, మార్చి 20

అంగోలాలో శాంతి భద్రతలు రక్షించే నిమిత్తం 250 మందితోగల దళంనుండి ఎటువంటి ప్రతిఘటనా లేకుండా బ్రిటిష్ పారాట్రూపర్లు నిన్న అంగోలా ద్వీపాన్ని స్వాధీనం చేసుకున్నారు.

శాంతి భద్రతల స్థాపనలో సహకరించవలసిందిగా అంగోలాలోని 6 వేల మంది ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ బ్రిటిష్ ప్రభుత్వాధికారులు నిన్న హెలీకాప్టర్లనుంచి కరపత్రాలు వెదజల్లారు.

నిన్న తెల్లవారుఝామున పారాట్రూపర్లు, రకరంతుపాకులు, కొన్ని రైఫిళ్ళుమాత్రమే వాడా దళం అంగోలా తీరప్రాంతాన్ని చుట్టు ముట్టాయి.

అంగోలా ప్రజలు నిద్రనుంచి మేల్కొనకుండానే అంగోలా పూర్తిగా వశమయింది అంగోలా ద్వీపంలోవున్న నాడు విమానాశ్రయాన్నికూడా బ్రిటిష్ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. దీనిలోబాటు అన్ని కీలకమైన ప్రదేశాలను కూడా వశపర్చుకున్నారు.

అంగోలాలో శాంతి భద్రతలు కాపాడేందుకై 250 మంతితో గల దళంవద్ద నాటు రకం తుపాకులు, కొన్ని రైఫిళ్ళుమాత్రమే వున్నాయి.

అంగోలా ప్రజలు వాంఛించనటువంటి పరిపాలనను ప్రజలపై బ్రిటిష్ రుద్దరాదని కరపత్రాలలో పేర్కొనబడింది.

బ్రిటన్‌తన దళాలను అంగోలాలో దింపక పోతే సంప్రదింపులు జరపడానికి ఎక్కువ అవకాశం వున్నట్టు అంగోలా అధ్యక్షునిగా ప్రకటించుకున్న రోబర్టో పత్రికా

[మిగతా 2వ పేజీలో]



లక్ష్యాన్ని మించి ఆహారనిలవలు

వ్యవసాయ ధరల కమిషన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 19

ఈ సంవత్సరం మధ్యకి ఆహార ధాన్యాల నిలవల లక్ష్యాన్ని అధిగమించుతామని వ్యవసాయ ధరల కమిషన్ తెలియచేసింది.

ప్రభుత్వ ఆహారధాన్యాల నిలవల లక్ష్యం 70 లక్షల టన్నులు. 1969 - 70 నాటికి గోధుమల సేకరణ కనీస కార్యక్రమంక్రింద 36 లక్షల టన్నులు, 1968-69 లక్ష్యంకంటె 14 లక్షల టన్నులు ఎక్కువగా సేకరించాలని రాబోయే ఆహారధాన్యాల ధరల విధానంపై వివేదికలో కమిషన్ సిఫార్సు చేసింది.

1968-69 లో గోధుమల ఉత్పత్తి 172.3 లక్షల టన్నులు ఉంటుందని భావిస్తున్నట్లు, 1967-68 లో ఈ ఉత్పత్తి 165.7 లక్షల టన్నులు మాత్రమే ఉన్నట్లు తెలిపింది.

ఎర్ర గోధుమ క్వింటాల్ రు. 66/=లు మధ్య రకం తెల్ల గోధుమ రు. 70/=లు మేలు రకం గోధుమ క్వింటాల్ రు. 74/-లు సేకరణ ధరలుగా సిఫార్సు చేసింది.

రాష్ట్రాల మధ్య ఆహార ధాన్యాల తరలింపుపై ప్రస్తుతంఉన్న నిర్బంధాలను కొనసాగించడంపట్ల కమిషన్ అనుకూలత వెల్లడించింది.

అమ్మకమునకు

విజయవాడ నం. 1 టౌన్ కందులవారి వీధియందు వ్యాపారమునకు అనువైనస్థలము. ప్రస్తుతమున్న పెంకుటి యింటితో సహా అమ్మబడును.

వివరములకు :

ఉద్దండ సోమశేఖరరావు

పేరాల మార్కెట్టువద్ద.

చీరాల, గుంటూరుజిల్లా.

వాయిదాల పద్ధతిని HI-FI ట్రాన్సిస్టర్

నెలవారీ రు 10/- కట్టిన, నేషనల్ పానాసోనిక్ HI - FI 60 జపాన్ మోడల్ పోర్టబుల్ ఆల్‌వేవర్ట్ ట్రాన్సిస్టర్ రు. 165/- లకే మీ ఇంటికి పంపబడుతుంది.

COOPEX INDIA (v-v-18)
BOX 1616, DELHI-6

జూమారబ్

శక్తివంతమైనది & చవక తక్కువైనది

బాధ తగ్గింది

బాబా ఆయిల్ రబ్ ఇరోండి
ఒంట్రిస్సు, అలుపు తొలగిపోతాయి

అమ్సా పో బాక్స్ 518 మద్రాసు-3
పో బాక్స్-16460 బొంబాయి-16

ఇరగవరం గ్రామపంచాయతీ

ఎర్బిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా ఇరగవరం గ్రామ పంచాయతీ ఏరియా అర్జునుడు పాలెంలో గొంతేరు డ్రయినుమీద డిపార్టుమెంటల్‌గా చేయబడుచున్నసిమ్మెంటు బ్రిడ్జి రిపేర్సును రు. 30,000/- ఎస్టిమేటుకు పనిచేయుటకుగాను ది. 24-3-69 వ తేదీ మధ్యాహ్నం 4 గంటల వరకు యీ దిగువ సంతకము చేసినవారిచేగాని, వారివల్ల అధికారము పొందిన మరియొకరిచేగాని కొటేషన్సు తీసుకొనబడును. మిగిలిన వివరములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం.) టి.వి. పట్టాభిరామయ్య
కార్యనిర్వహణాధికారి

ఫుడ్, అగ్రికల్చరల్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ & కోపరేషన్ మంత్రిత్వశాఖ (ఆహారశాఖ)

టెండరు నోటీసు

నెం. 24-8-69 PUR III

ఎ. యస్. సి. స్పెసిఫికేషన్ నెం. 45 కు కన్‌ఫరంచేస్తూ 3596 టన్నుల పప్పుధాన్యాలు 10.5.69 నాటికి డెలివరీ చేయుటకు చీఫ్ డైరెక్టర్ ఆఫ్ సప్లైజ్ ఆర్మీ పర్చేజ్ ఆర్గనైజేషన్, క్విక్‌విలన్, న్యూఢిల్లీవారిచే టెండర్లు 10-4-69 ఉదయం 9 గంటలవరకు కోరబడుచున్నవి. టెండరుఫారము ఖరీదు కాష్‌గా గాని, లేక మనియార్డరుగా గాని ఒక్కొక్కటి నెట్‌కు రు. 10/- లు (తిరిగి ఇవ్వబడదు) కట్టాలి. రాష్ట్ర ప్రభుత్వము వారిచే నిర్వహింపబడిన స్టేషన్‌లనుండి ఎస్టిమేటులు అంగీకరింపబడవు. ఇతర వివరాలకు 26-3-69 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 537 (215)/68

తూర్పుపాకిస్తాన్ అంతటా అరాచకపరిస్థితి

దినాజ్‌పూర్ జిల్లాలో వీధిపోరాటాలు: గృహదహనాలు; రైళ్ళదోపిడీలు

కరాచీ, మార్చి 19

తూర్పు పాకిస్తాన్‌లోని (దినాజ్‌పూర్ జిల్లా) రైల్వే కేంద్రమయిన, పరబతిపూర్‌లో సమ్మెచేస్తున్న విద్యార్థుల మధ్య కొట్లాటలు ప్రారంభంఅయి, గృహదహనాలు, వీధిపోరాటాల స్థాయిలోకి చేరడంతో సైన్యాన్ని రంగంలోకి దించారు. పట్టణంలో కర్ఫ్యూ విధించారు.

ఈ ఘర్షణల్లో ఇరువురు మరణించారు, సుమారు వెయ్యి యిండ్లు తగులబడ్డాయి. 200 మంది పైగా గాయపడ్డారు.

మౌలానా భషానీ వర్గానికి చెందిన వామపక్ష విద్యార్థులకు, మితవాద పక్ష విద్యార్థులకు మధ్య మొదట ఘర్షణ ప్రారంభం అయింది.

ఢాకాకు 110 మైళ్ళలో వున్న మిలికాండా వద్ద ఒక రైలును జనసమూహం లూటీ చేసింది. ఈ సందర్భంగా ఒక వ్యక్తి హత్య గావింపబడ్డాడు. మరో రైలునుగూడా అడ్డగించారు.

దాదాపు తూర్పు పాకిస్తాన్ అంతటా అరాచక పరిస్థితి ఏర్పడినట్లు వార్త లందుతున్నాయని కరాచీనుంచి ఛాయిటర్ విలేకరి వ్రాస్తున్నాడు.

దేశంలో ప్రాణాలకు, ఆస్తిపాస్తులకు భద్రత మృగ్యం కావటంతో రెచ్చగొట్టే చర్యలను అణచివేయటానికి గట్టి చర్యలు తీసికోవాలని అయూబ్ ప్రభుత్వం నిర్ణయించింది.

తూర్పు పాకిస్తాన్‌లో హత్యలు, దోపిడీలు, గృహదహనాలు. హద్దు మీరిపోయాయని మంత్రివర్గ సమావేశానంతరం హోంమంత్రి వైస్ అడ్మిరల్ ఎ. ఆర్. ఖాన్ అన్నాడు.

రైతాంగం, విద్యార్థులు, కార్మికుల్లో అశాంతి ప్రబలిందని, ప్రభుత్వోద్యోగులపై దాడులు అధికమయ్యాయని అన్నాడు.

పశ్చిమ పాకిస్తాన్‌లో కూడా ఎవరూ భద్రత వున్నట్లు భావించడంలేదు. పరిస్థితులు క్షణక్షణానికి దిగజారుతున్నాయన్నాడు.

దౌర్జన్యవర్యలను, ప్రోత్సహించే ధోరణులను తీవ్రంగా ఎదుర్కోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు పంపినట్లు హోంమంత్రి తెలిపాడు.

పౌర అధికారులకు, సైన్యానికి మధ్య సమన్వయానికి సమగ్ర సూచనలు యిచ్చామని చెప్పాడు.

చట్టానికి లోబడి ఎవరేమి చెప్పినా పర్వాలేదు. కాని చట్టధిక్కరణ సహించటం జరగదని అన్నాడు.

అధికార మార్పిడి శాంతియుతంగా జరగటానికి రాజకీయవాదులు, విద్యార్థులు, ప్రజలు సహకరించాలని కోరాడు.

ఢాకాలో రైల్వే సంబంధాలు బంద్

తూర్పు పాకిస్తాన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి ఢాకా వచ్చే రైళ్ళు, ఢాకా నుంచి వెళ్ళే రైళ్ళు ఈరోజు ఆగిపోయాయి. మిచికాండావద్ద రైలుపై జరిగిన దాడితో రైల్వే డ్రైవర్లు బంద్లు నడపటానికి తిరస్కరించారు.

మిచికాండావద్ద రైలును ఆపుచేసి జనసమూహం డ్రైవర్‌ను, ఫైర్‌మన్‌ను ఎత్తుకుపోయారు. వారిజాడ తెలియటంలేదు.

కరాచీ రేవు కార్మికుల సమ్మె

కరాచీ రేవులోని 6 వేల మంది కార్మికులు సమ్మె చేయటంతో, పాకిస్తాన్‌లో కల్లా పెద్దదయిన రేవులో ఈ నెలలో రెండవ దఫా పని స్తంభించిపోయింది.

తమ వేతనాలను 20 శాతం పెంచాలని కోరుతూ కార్మికు లీసమ్మె చేశారు.

సమ్మెచేస్తున్న కార్మికుల్లోని ఇరువర్గాల మధ్య ఘర్షణజరిగి ఒకవ్యక్తి మరణించాడు.

వివిధ యూనియన్లకు చెందిన కార్మికులు కత్తులు, కర్రలతో ఘర్షణకు పాల్పడ్డారు.

భషానీ హెచ్చరికలకు ప్రభుత్వ ఖండన

తమ సమ్మతి లేకుండా ఎన్నికలకు అంగీకరించినవారెవరయినా, వారి నాశనం తప్పదని నేషనల్ అవామీలీగ్ నాయకుడు మౌలానా భషానీచేసిన హెచ్చరికను ప్రభుత్వం ఖండించింది కాని. ప్రజల్లో పలుకుబడిగల భషానీని ఎదిరించడం ఎలాగో అయూబ్ ప్రభుత్వానికి అర్థంకావటంలేదు.

సామ్రాజ్యవాద అవశేషాలను పూర్తిగా నిర్మూలించే వరకు కార్మికులు విశ్రమించరాదని ఈ రోజు భషానీ ఒక కార్మికసభలో మాట్లాడుతూ పిలుపు యిచ్చాడు.

కార్మికుల కోర్కెల్ని అమోదించకపోతే ఫ్యాక్టరీలను స్వాధీనం చేసుకోవలసి వస్తుందని కూడా ఆయన హెచ్చరించాడు.

అధ్యక్షులు అయూబ్ దేశాన్ని నాశనం చేస్తున్నారని, వెంటనే ఆయన రాజీనామా చేయాలని మాజీవిదేశాంగశాఖమంత్రి శ్రీ భుట్టో తిరిగి డిమాండ్ చేశారు.

పత్రికలపై పోస్టల్ చార్జీ తగ్గింపుకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 13

ప్రాంతీయ భాషలలో వెలువడే పత్రికల నుండి వసూలు చేస్తున్న పోస్టల్ చార్జీ 5 పైసలనుండి 2 పైసలకు తగ్గించాలని కోరుతూ 104 మంది పార్లమెంటు సభ్యులు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ మెమొరాండంపై ఎనిమిది సభ్యులతో పాటు శ్రీయుతులు శ్రీ ఓంకార్‌లాల్ భోరా, యస్. ఆర్. రాకేష్ సంతకాలు చేశారు.

సైనిక పాటవంలో పాకిస్తాన్‌పై భారత్ పైచేయి

రక్షణమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 19

1965 తర్వాత నాటోకూటమిదేశాల నుంచి చైనా, సోవియట్ దేశాల నుంచి పాకిస్తాన్ దు. 480 కోట్లు విలువచేసే ఆయుధ సామగ్రి దిగుమతి చేసుకున్నప్పటికీ పాకిస్తాన్ కంటే అన్ని రంగాలలోనూ భారతదేశమే బలంగా వుందని. పాకిస్తాన్ ఆయుధ సేకరణ చూచి ఎవరు కంగారు పడనక్కరలేదని రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఈ రోజు రాజ్యసభలో చెప్పారు.

భారతదేశానికి పాకిస్తాన్‌తో బాటు ఉత్తరాన మరోశత్రువున్నదని, ఈ రెండు ప్రమాదాల దృష్ట్యా, మన రక్షణ పాటవం పుంటున్నదని మంత్రి అన్నారు.

1965 పోరాటంలో పాకిస్తాన్‌కు తీవ్ర నష్టాలు సంభవించాయని మంత్రి చెప్పారు.

శ్రీ ఎ. పి. చటర్జీ అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ రెండు కాల్పుల దళాలకు కావలసిన ఆయుధ సామగ్రిని చైనా పాకిస్తాన్‌కు యిచ్చిందని స్వరణ్‌సింగ్ తెలిపారు.

250 టాంకులు, 200 మిగ్ విమానాలు, అనేక విడిభాగాలు చైనా సప్లయి చేసిందని అన్నారు.

ఆంధ్రా పేపర్ మిల్స్

నాయకుల నిరశన ప్రారంభం

[విశాలాంధ్ర విలేకరి]

రాజమండ్రి, మార్చి 20

ఆంధ్ర పేపర్‌మిల్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి, సహాయకార్యదర్శులు శ్రీ ఎ. వి. రమణయ్య, హెచ్. నీలమ్యూల్ నేడుదయం మిల్లు గేటువద్ద నిరాహారదీక్ష ప్రారంభించారు.

వైద్య సెలవులో వుండగా బర్తరఫ్ చేసిన కార్మికుల తొలగింపును నిలుపుదల చేస్తూ, ఇటీవల కుదిరిన ఒప్పందాన్ని అమలుపర్చాలని మేనేజిమెంటు పక్షపాతి పుకు గురయినవారిని తిరిగి పనిలోకి తీసుకోవాలని, పైప్‌లఆఫీసు ఇన్‌చార్జిని ట్రాన్స్‌ఫర్ చేయాలనీ అనవసర సమస్యలు సృష్టించుతున్న అధికార్లమీద చర్యలు తీసుకోవాలని కోరుతూ యీ నిరాహార దీక్ష ప్రారంభించారు.

శ్రీ రమణయ్య, మరియొక ఉపాధ్యక్షులు వానపల్లి వీరాస్వామి, నిరశనదీక్ష ప్రారంభానికిముందు కార్మికుల నుద్దేశించి మాట్లాడారు.

మంత్రులపైఆరోపణల విచారణకు బిల్లు

కేరళశాసనసభలో ప్రతిపాదన

తిరువనంతపురం, మార్చి 18

మంత్రులు, శాసన సభ్యులు. రాజకీయ నాయకుల పై వచ్చే అవి నీతి, బంధుప్రీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు ఆకస్మిక మిచ్చేబిల్లును కేరళ శాసనసభలో నేడు ప్రవేశపెట్టారు.

"కేరళ ప్రజా ప్రతినిధుల (విచారణ) బిల్లు, 1968" అని పేర్కొనబడిన ఈ బిల్లు యీ తరహాలో మొట్టమొదటిది.

ఈజిప్టులో విమాన ప్రమాదం

91 మంది దుర్మరణం

కైరో, మార్చి 20

కైరోకు దక్షిణంగా 400 కిలో మీటర్ల దూరంలోనున్న అస్వాన్ విమానాశ్రయం వద్ద ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు చెందిన ఇల్యూషిన్ - 18 విమానం నేడు కూలి బ్రద్దలైన ఫలితంగా 91 మంది మృతి చెందారని సిరియాసియా వార్తాసంస్థ తెలియచేసింది.

10 మంది గాయపడ్డారు.

94 మంది యాత్రీకులు తమ యాత్రను ముగించుకొని జీవాస్‌నుంచి అస్వాన్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమాన సిబ్బంది 7 గురు ఉన్నారు.

విమానం భూమిపై దిగే సమయంలో ఒక రెక్క భూమికి కొట్టుకోవడం వల్ల సంభవించాయి.

శ్రీ రంగారెడ్డి ప్రకటన

[1 వ పేజీ తరువాయి]

తున్నారని ఆయన చెప్పారు.

తెలంగాణా మిగులునిధులపై శ్రీ కుమార్ లలిత్ నివేదికను ప్రస్తావిస్తూ మిగులునిధులకు సంబంధించిన సమాచారాన్నంతటినీ ఆయన యివ్వలేదని, మిగులు నిధులు చాల ఎక్కువ ఉంటాయని శ్రీ రంగారెడ్డి తెలిపారు.

ఆంధ్రులకు తెలంగాణా భూస్వాములు అర్థభాసిసలట!

తెలంగాణాలో నిజాస్వాముల భూములను ఆంధ్రప్రాంతంవారుకొంటున్నారని, తత్ఫలితంగా తెలంగాణా భూస్వాములు ఆంధ్రులకు అర్థబానిసలుగా తయారయ్యారని శ్రీ రంగారెడ్డి తన ప్రకటనలో అన్నారు.

తాను ఉపముఖ్యమంత్రిగా వున్నకాలంలో తెలంగాణా ప్రజలకు ఎట్టి అన్యాయాలు జరుగకుండా తాను అడ్డుపడుతూ వచ్చానని. ఆ తర్వాత యేమైంది తనకు తెలియదని అయన ప్రకటించారు.

శ్రీ సంజీవరెడ్డి తెలంగాణా డబ్బు మాత్రమే గాక ఆంధ్ర ప్రాంతంనుంచి డబ్బు తరలించి తెలంగాణాను అభివృద్ధి చేస్తానని తనకు హామీయిచ్చారని, అంతేకాక ఇంకా చాలహామీలు తన కిచ్చారని. ప్రజా శ్రేయస్సుదృష్ట్యా వాటిని బయటపరచడం లేదని ఆయన తెలిపాడు.

తాను 1962 లో అంటే మూడవ సాధారణ ఎన్నికలలో ఓడిపోవడానికి అనేక కుట్రలు కారణమని. అయితే, ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఆ కుట్రలను బయట పెట్టదలచుకోలేదని అన్నారు.

రాజకీయ వర్గాల పరిశీలన

శ్రీ కొండా వెంకట రంగారెడ్డి ప్రత్యేక తెలంగాణాను కోరడం ఇక్కడి రాజకీయ వర్గాల వారికి ఎట్టి ఆశ్చర్యాన్ని కలిగించలేదు. 1956 కు పూర్వం ముక్కోటి తెలుగు ప్రజలు విశాలాంధ్రకై పోరాడుతున్నపుడు శ్రీ రెడ్డి అందుకు వ్యతిరేకంగా ఉన్నారు. కాని ఆ ప్రజా ఉద్యమానికి ఎదురు నిలవలేక రాజీపడి 1956 లో కుదిరిన పెద్దమనుష్యుల ఒప్పందంపై సంతకాలు చేసిన 8 మంది పెద్దమనుష్యులలో వీరొకరు.

తర్వాత శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నపుడు వీరు ఉప ముఖ్యమంత్రిగా ఉండేవారు. 1962 సాధారణ ఎన్నికలలో ఓడిపోయారు. ఇప్పుడు వీరు విశ్రాంతి తీసుకుంటున్నారు.

1969 జనవరి 19 న జరిగిన అఖిలపక్ష ఒప్పందంతర్వాత శ్రీ బ్రహ్మానందరెడ్డిని తెగ పొగడుతూ వారికి అన్ని రకాల సహాయాన్ని అంద జేయవలసిందిగా ప్రకటనచేసినసంగతి పాఠకులకు విదితమే. తర్వాత వారం రోజులలోనే మరో ప్రకటన చేస్తూ తాను వునరాలోచించుకోవలసి వస్తుందని అన్న సంగతి కూడా పత్రికా పాఠకులకు తెలిసిన సంగతే. నిన్న ప్రత్యేక తెలంగాణాను కోరుతూ ప్రకటించారు.

బహుశా వారం రోజుల తర్వాత మళ్ళీ మనసు మార్చుకొని మరో ప్రకటన చేయవచ్చని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

మంత్రుల ప్రసంగాలకు అంతరాయం

నిన్న సాయంత్రం యిక్కడ 'చుక్కాని' పత్రపత్రిక దశమ వార్షికోత్సవం సందర్భంగా 'సమాజంలో పత్రికల పాత్ర' అన్నఅంశంపై పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రసంగిస్తుండగా ప్రత్యేక తెలంగాణావాదులు నినాదాలు చేశారు.

అదే సభలో మద్యపాన నిషేధం, ఎక్సైజ్ మంత్రి శ్రీ వి. సత్యనారాయణరావు ప్రసంగిస్తుండగాకూడా విద్యార్థులు నినాదాలు చేశారు.

'ఆంధ్రులు వెనక్కి వెళ్ళారి' అని నినాదాలు చేశారు.

నేటి సాయంత్రం యిక్కడ వై. యం. సి. ఎ. హాలులో విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగానికి అంతరాయం కలిగించిన సందర్భంగా 5 గురు విద్యార్థులను అరెస్టుచేశారు.

సభాభవనం ప్రధానద్వారంలో 25 మంది విద్యార్థులు నిలబడి ప్రత్యేక తెలంగాణా నినాదాలు యిచ్చేవరికి పోలీసులువచ్చి వారిని చెదరగొట్టారు.

సభానంతరం విద్యా మంత్రి తిరిగి వస్తుండగా ఆ ప్రక్కనే వున్న ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ప్రత్యేక తెలంగాణారాష్ట్రాన్ని డిమాండ్ చేస్తూన్న కరపత్రాల కట్టలను విసరివేశారు.

విద్యార్థినుల దళాలవారి నిరాహార దీక్ష

ఉస్మానియా విశ్వ విద్యాలయానికి చెందిన మహిళా కళాశాల విద్యార్థినులు నేటినుంచి ప్రత్యేక తెలంగాణాను డిమాండ్‌చేస్తూ దళాలవారీ నిరాహారదీక్షను ప్రారంభించారు.

నేడు 5 గురు విద్యార్థినులు నిరాహార దీక్షను ప్రారంభించారు.

1956 లో యేర్పడిన తెలంగాణా మహాసభ నేడొక ప్రకటనచేస్తూ, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం డిమాండ్‌ను పునరుద్ఘాటించింది.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఆందోళనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం వ్యక్తం చేస్తున్నామని ఆ మహాసభ ప్రకటించింది.

లేబరేటరీకి నిప్పు

గాంధీ వైద్యకళాశాలలోని లేబరేటరీగదికి కొంతమంది విద్యార్థులు మొన్న నిప్పు పెట్టడంలేదనో తేలియదు.

మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి రాజీనామా

[1వ పేజీ తరువాయి]

తీసుకోదలచిన చర్యలను గవర్నర్ ఉదహరించ లేదన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటుకు డిమాండు

రాష్ట్రంలో మంత్రివర్గం ఏర్పాటుకు మెజారిటీలోవున్న తమపార్టీని ప్రోత్సహించవలసిందిగా కాంగ్రెసు శాసనసభ పార్టీ ఉపనాయకుడు శ్రీశ్యామ్ చరణ్ శుక్లా గవర్నర్‌ను డిమాండు చేశారు.

ఎస్. వి. డి. ముఖ్యమంత్రి రాజీనామాచర్య కాంగ్రెసు పూర్తి మెజారిటీలోవున్నదన్న విషయాన్ని అంగీకరించడమేనని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అసెంబ్లీలో బలాబలాలు తేల్చుకోడానికి భయపడి శాసనభను రద్దుచేయమని కోరారని శ్రీ శుక్లా తెలియజేశారు.

శ్రీ డి. పి. మిశ్రాకు హైకోర్టు అనుమతి

కొన్ని చరతులపై రాష్ట్ర అసెంబ్లీలో కూర్చొన వచ్చని రాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ నాయకుడు శ్రీ డి. పి. మిశ్రాకు మధ్యప్రదేశ్ హైకోర్టు అనుమతించింది.

ఈ విషయాన్ని శ్రీ మిశ్రా ప్రకటిస్తూ, తాను ఓటు వేయడానికి గాని, సభా కార్యక్రమాలలో పాల్గొనడానికి గాని, లేక శాసన సభ్యుని అలవెన్సు తీసుకోవడానికి గాని వీలులేదని తెలియజేశాడు.

కసూల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1963 లో పోటీ చేసిన శ్రీ డి. పి. మిశ్రా ఎన్నిక చెల్లనేరదంటూ ఇటీవలే మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు యిచ్చింది. ఈ విషయమై తాను సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకునే నిమిత్తం ఢిల్లీ వెళ్ళనున్నానని ప్రకటించారు.

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశం

మధ్యప్రదేశ్ పరిణామాలు గురించి చర్చించే నిమిత్తం కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు నిన్న ఢిల్లీలో సమావేశమై తిరిగి ఈరోజు కూడా సమావేశమవడానికి నిర్ణయించింది.

అధిష్టానవర్గంతో చర్చలు జరపడానికి శ్రీ డి. పి. మిశ్రా నేడు ఢిల్లీకి రావచ్చు.

శాసనసభ్యుడుగా శ్రీ డి. పి. మిశ్రా ఒక వేళ కొనసాగని పక్షంలో మధ్యప్రదేశ్ కాంగ్రెసు శాసనసభ పార్టీకి ప్రత్యామ్నాయ నాయకుడిని ఏర్పాటు చేసే నిమిత్తం కాంగ్రెసు అధిష్టానవర్గం తీవ్రంగా యోచిస్తోంది.

మధ్య ప్రదేశ్‌లో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే నిమిత్తం కాంగ్రెసు పార్టీలో మెజారిటీ వచ్చేటట్లుగా తగినంత మంది చేరారన్న వార్తల కోసం అధిష్టాన వర్గం ఎదురు చూస్తున్నది.

మార్చి 16 వ తేదీన 22 మంది ఇచ్చిన తంగా కాంగ్రెసులో చేరారని, కాంగ్రెసు ప్రతినిధి పేర్కొన్నారు. మరో 12 మంది చేరినట్లు ప్రదేశ్ పార్టీ దృవీకరించింది. ప్రస్తుతం కాంగ్రెసుకు 118 స్థానాలున్నాయి. ప్రభుత్వాన్నిఏర్పాటు చేయడానికి ఇంకా అదనంగా 34 స్థానాలు కావాలి.

తమిళనాడులో కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్నవారికి ఆర్థిక సహాయం ఎక్కువగా చేస్తున్నందువల్ల సరిహద్దు గ్రామాలలోని కేరళ ప్రజలు అక్కడికి వెళుతున్నారని కేరళ ఆరోగ్యమంత్రి చెప్పారు.

'భాషా ప్రయుక్త రాష్ట్రాలను తిరుగదోడే సమస్య లేదు'

రాజ్యసభలో శ్రీ వి. సి. శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును తిరుగదోడే సమస్య లేదని నేటి రాజ్యసభలో దేశీయ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ వి. సి. శుక్లా తెలిపారు.

భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలను ఏర్పరచిన కారణంగా విచ్ఛిన్నకర వైఖరులు పెరుగుతున్నాయని, అందుచేత భాషాప్రయుక్త రాష్ట్రాలను రద్దు చేయాలని కొందరు వ్యక్తులు చేసినసూచనలు ప్రభుత్వానికి అందాయని శ్రీ శుక్లా అన్నారు.

భాషా ప్రయుక్తరాష్ట్రాల నిర్మాణంసరైన చర్యఅని ప్రభుత్వం భావిస్తున్నదని విచ్ఛిన్నకర ధోరణులకు వ్యతిరేకంగా ఆ విధానం ఒక రక్షణఅని అయన చెప్పారు.

అంటించారని తెలియవచ్చింది.

అగ్నిమాపక దళాలు వచ్చి మంటలను ఆర్పివేశాయి.

లేబరేటరీకి చాల ఎక్కువ నష్టం జరిగిందని అగ్నిమాపక దళాలవారు తెలిపారు.

ఈ అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందని గాంధీ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

తెలంగాణా శాసన సభ్యులకు విజ్ఞప్తి

తమ సభ్యత్వానికి రాజీనామాచేసి తెలంగాణా రాష్ట్రం సమస్యపై తిరిగి నిలబడాలని తెలంగాణా ప్రజాసమితి నేడొక ప్రకటనలో తెలంగాణా ప్రాంతం శాసనసభ్యులకు విజ్ఞప్తి చేసింది.

తెలంగాణా ప్రాంతంలోని నిజపరిస్థితిని శాసనసభకు అందించడంలో శాసనసభ్యులు పైపైకి చెందారని తాము భావిస్తున్నామని ఆ ప్రకటనలో తెలిపారు.

సైనిక ప్రయోజనాలకు సముద్రగర్భం వాడకుండా నిషేధించే ఒప్పందం

జెనీవా నిరాయుధీకరణ సమావేశంలో సోవియట్ ప్రతినిధిచే ముసాయిదా ప్రతిపాదన

జెనీవా, మార్చి 19

సముద్రగర్భాన్ని సైనిక ప్రయోజనాలకు వినియోగించకుండా నిషేదించే ముసాయిదా ఒప్పందాన్ని నిన్న యిక్కడ ప్రారంభమయిన నిరాయుధీకరణ మహాసభలో సోవియట్ యూనియన్ ప్రతినిధి ప్రతిపాదించారు.

7 మాసాల అనంతరం ప్రారంభం అయిన సమావేశానికి అమెరికా అధ్యక్షులు నిక్సన్ సందేశం పంపుతూ, సంఘర్షణ యుగానికి స్వస్తి చెప్పి. సంప్రదింపుల యుగాన్ని ప్రారంభించటం మన లక్ష్యంగా వుండాలని అన్నారు.

అమెరికా - సోవియట్ దేశాధినేతల సమావేశం త్వరలో సంభవమనే విశ్వాసాన్ని నిక్సన్ వ్యక్తం చేశారు.

అణ్వస్త్ర నిషేధం వెంటనే జరగాలని సోవియట్ ప్రధాని కొసిగిన్ తన సందేశంలో కోరారు.

అంగోలా స్వాధీనం

(1 వ పేజీ తరువాయి)

విలేకర్లతో పేర్కొన్నారు.

అంగోలా ద్వీపంలో దిగిన బ్రిటిష్ దళాలపై వ్యాఖ్యానిస్తూ, యుద్ధరంగంలో మనం ప్రాణాలు కోల్పోవడం అర్థంలేనిమాట అన్నారు.

ఒకవేళ బ్రిటిషు సైన్యాలు పెద్దఎత్తున అంగోలాలో ప్రవేశిస్తే తుపాకులు పేల్చవద్దని అంగోలా శాంతిభద్రతా దళాలకు ఆజ్ఞ ఇవ్వడం జరిగిందని రోనాల్డ్ పేర్కొన్నాడు.

అంగోలా అధ్యక్షుడు రోనాల్డ్ ప్రతినిధి ప్రకటనను వినడానికి విముఖత తెలియజేస్తూ ఐ. రా. స. వలస వ్యవహారాల కమిటీలోని బ్రిటిష్ ప్రతినిధివర్గం వాకౌట్ చేసింది.

అంగోలాలోకి ప్రవేశించిన మొత్తం బ్రిటిష్ పారాట్రూపర్ల సంఖ్య 315 మంది.

బ్రిటిష్ పారాట్రూపర్లు అంగోలాలోకి ప్రవేశించడంపట్ల ఐ. రా. స. లోని ఆఫ్రికన్లు తమ తీవ్ర విచారం వ్యక్తపరిచారు.

రొడీషియా సమస్యపై చర్య తీసుకొనడానికి తిరస్కరించిన బ్రిటన్ అంగోలాపై దిక్కుమాలిన బ్రహ్మాస్త్రం ప్రయోగించిందని ఆఫ్రికన్ ప్రతినిధులు విమర్శించారు.

డిప్యూటీ స్పీకర్ ఆందోళన

న్యూఢిల్లీ మార్చి 20

అంగోలాద్వీపాన్ని బలవంతంగా బ్రిటన్ ఆక్రమించుకున్నందుకు నేడు లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ శ్రీ భాదిక్కార్ సభ్యులతో పాటు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

ఇప్పుడైనా కామన్వెల్త్‌ను నుండి భారత్ విరమించుకోవాలని సామాజ్య వాదులు చర్యను ఖండిస్తూ ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ అన్నారు. ఒక జాతిని అణచివేసిన బ్రిటన్ చర్యను ఖండిస్తూ ప్రభుత్వం ప్రకటన చేయాలని ఆయన అన్నారు.

ఒక చిన్న జాతిపై పెద్ద సైన్యాన్ని పంపిన బ్రిటన్ చర్యపట్ల ప్రతి సభ్యుడు సహజంగా ఆందోళన చెందుతున్నాడని డిప్యూటీ స్పీకర్ అన్నారు.

ఆటోమేషన్ వ్యతిరేక పోరాటం

ఎల్. ఐ. సి. సిబ్బందికి నాయకుని ఉద్బోధ

హైదరాబాదు, మార్చి 20

హైదరాబాదు డివిజన్ జీవిత బీమా సంస్థ ఎంప్లాయీస్ యూనియన్ 13వ వార్షిక సర్వసభ్య సమావేశం, జంటనగరాల జీవిత బీమా సంస్థ ఎంప్లాయీస్ సర్వసభ్య సమావేశం ఇటీవల యిక్కడ జరిగింది.

ఈ సమావేశాల్లో ఈ ఎంప్లాయీస్ ఫెడరేషన్ దక్షిణ మండల ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. ఎం. సుందరం ప్రసంగించారు.

ఆటోమేషన్ విపత్తును వ్యతిరేకంగా ధృఢదీక్షతో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన ఉద్బోధించారు.

ఉభయ సమావేశాలకు శ్రీ ఎస్. నరసింహారావు అధ్యక్షత వహించారు.

కొత్త సంవత్సరానికి (1969)కు ఈక్రింది వారు ఆఫీసు బేరర్లుగా ఎన్నికైనారు.

అధ్యక్షులుగా శ్రీ ఎస్. నరసింహారావు. ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. డి. శర్మ. ప్రధాన కార్యదర్శిగా శ్రీ వై. కృష్ణమూర్తి. సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎస్. వి సుబ్రహ్మణ్యం. కో

ప్రాంతీయ దేశీయ వ్యవసాయ కార్మికోద్యమ ఐక్యతకు దెబ్బ

శ్రీ గుజ్జుల ఎల్లమందారెడ్డి వివరణ

కందుకూరు, మార్చి 20

ఆంధ్ర - తెలంగాణా విభేదాలు రాష్ట్రంలో వ్యవసాయ కార్మికోద్యమానికి, ప్రజాతంత్ర ఉద్యమాలకుతీరని నష్టాన్ని కలిగిస్తాయి - ఆంధ్ర - తెలంగాణాలలోని వ్యవసాయ కార్మికుల ఐక్యతే భూస్వామ్య వ్యతిరేక పోరాటానికి రక్షణ అని శాఖవరం వ్యవసాయ కార్మికుల జనరల్‌బాడీ సమావేశంలో మాట్లాడుతూ, శ్రీ గుజ్జుల ఎల్లమందారెడ్డి ఉద్ఘాటించారు.

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా శాఖవరం గ్రామంలో వ్యవసాయ కార్మికసంఘ జనరల్‌బాడీ సమావేశం ఈనెల 13 వ తేదీన జరిగింది.

దూరపు 100 మంది వ్యవసాయ కార్మిక సంఘ సభ్యులు హాజరైనారు. ఈ సమావేశమునకు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ దానరి కోట్లింగం అధ్యక్షత వహించారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ కూనంనేని రాములు, శ్రీ నవదా రెడ్డి ప్రసంగించారు.

తర్వాత రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి రాష్ట్రంలో వ్యవసాయ కార్మికసంఘం సాధిస్తున్న కృషిని వివరించారు. జూలై - ఆగస్టు సెప్టెంబరునెలలో దేశవ్యాపితంగా జరుగనున్న బంజరుభూముల పోరాటాల ప్రాముఖ్యమై అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం చేసిన నిర్ణయాలను వివరించినారు. తర్వాత రాష్ట్రములో ప్రస్తుతం తలెత్తిన ఆంధ్ర - తెలంగాణా విభేదాలను గురించి వివరించారు.

ప్రత్యేక తెలంగాణా నినాదం ఖండన

వరంగల్, మార్చి 18

ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని ఖండిస్తూ ఆ ప్రజాతి సమైక్యత కాపాడబడాలనీ, తెలంగాణా హక్కులు తక్షణం అమలు జరగాలనీ కోరుతూ వరంగల్ తాలూకా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం తీర్మానించింది.

మిగులు నిధులనుండి గ్రామ గ్రామాన అవసరాన్నిబట్టి విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలనీ, పోతనపాడు సమగ్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని, స్థానికులకు ఉద్యోగాలు గ్యారంటీ వుండాలని యీ సమావేశం కోరింది.

ఈ సమావేశం ఈనెల 10 వ తేదీన [illegible] కార్యాలయంలో శ్రీ రాజమల్లు అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రజాతి సమైక్యతపై శ్రీ కొండపల్లి గోపాలరావు రిపోర్టుయిచ్చారు.

పార్టీ సభ్యత్వం 3 వేల కోటాలో సుమారు 2 వేలు పూర్తి చేశారు. సభ్యత్వ చందాపై యిన్‌ను ఏప్రిల్ ఆఖరువరకు సాగించాలని. వెంటనే గ్రామ మహాసభలు జరపాలని నిర్ణయించారు.

వరంగల్ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని. వెంటనే శిస్తు రెమిషన్ యివ్వాలని. తదితర సమస్యలపై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ యీ సమావేశం మరొక తీర్మానం చేసింది.

మంకపేట టీచర్ల రాయబారం

మండపేట, మార్చి 20

మండపేట పట్టణ ప్రాథమికోపాధ్యాయ పెడరేషన్ (రిజిష్టర్డు) అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ డి. శ్రీ రామమూర్తి, శ్రీ జి. జానకిరావుగారు. ప్రతినిధివర్గంగా మున్సిపల్ కార్యదర్శి, వైస్‌చైర్మన్ శ్రీయుతులు వి. వెంకటసుబ్బయ్య, శ్రీ పి. పనన రామస్వులవద్దకు ఉపాధ్యాయ సమస్యలపై ఇటీవల రాయబారం వెళ్ళారు.

"స్టే" ఆర్డరుపై పని చేసిన ఉపాధ్యాయులకు జీతాలు. 1968 నవంబరుకు పూర్వం 55 సంవత్సరాలు నిండిన ఉపాధ్యాయులకు 55 నుండి 60 కి పెంపుదల. 2 సంవత్సరాల సర్వీసు నిండినవారికి ప్రొబేషనరీ పీరియడ్ డిక్లరేషన్‌గూర్చి, ప్రావిడెంటుఫండు తరచూ దాటులూగా చేర్చుకోవటం తదితర సమస్యలపై కృషిచేస్తామని; మున్సిపల్ కార్యదర్శి వైస్‌చైర్మన్‌లు వాగ్దానంచేశారు.

పోడూరు సమితిలో పెండ్లికానుకల పేరుతో నిర్బంధ వసూళ్లు

భీమవరం, మార్చి 20

పశ్చిమగోదావరిజిల్లా పోడూరువంచాయితీ సమితిలో సీనియర్ డివ్యూటీ ఇన్‌స్పెక్టర్ కుమారై పెండ్లి సందర్భంగా బహుమతుల పేరుతో నిర్బంధంగా డబ్బు వసూలుచేశారు.

ఈ కార్యక్రమంవల్ల ఉపాధ్యాయులే అనైక్యత గ్రూపు విధానం పెరిగి విల్లిపోయి పెంచుకోవడం పాధ్యాయులమధ్యకొట్టాటవరకు పోయినది. ఈ కొట్టాట జరిగిన సందర్భంలో సదరు గ్రామస్థులు కలుగజేసుకొని పరిస్థితిని విమర్శించకుండా సద్దుబాటుచేశారు. తమకు ప్రభుత్వంవారు ఈ విషయంపై బహిరంగ విచారణ జరపాలని, ఇకముందు ఇటువంటి వసూళ్ళ కార్యక్రమం జరగకుండా అధికారులపై తగిన నడ్డను తీసుకొని అరికట్టాలని ఉపాధ్యాయులు కోరుచున్నారు.

మంగళగిరి వైద్య ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ

మంగళగిరి, మార్చి 20

ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం మంగళగిరి బ్రాంచి జనరల్‌బాడీ సమావేశం ఈ నెల 12 వ తేదీన జరిగింది

ఈ సమావేశంలో ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి పాల్గొన్నారు.

మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచి మంగళగిరి, టి. బి. శానిటోరియమ్ యూనియన్‌కు ఈ క్రింది వారిని ఆఫీసు బేరర్సుగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడుగా శ్రీ వి. అమ్మన్న, ఉపాధ్యక్షుడుగా శ్రీ సి. హెచ్. వెంకయ్య, కార్యదర్శిగా శ్రీ యస్. గంగరాజు, సహాయ కార్యదర్శిగా శ్రీ యస్. లక్ష్మీనారాయణ, కోశాధికారిగా శ్రీ జి. రామదాసులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

మంగళగిరి హైస్కూల్లో చోరీ

మంగళగిరి, మార్చి 20

మంగళగిరి పి. కె. హయ్యర్ సెకండరీ స్కూలు ఆఫీసురూము, కార్యాలయంలో ఈనెల 12 వ తేదీ రాత్రి దొంగలుపడి ఆఫీసురూంలో బిగించివున్న 4 సీలింగ్ ఫ్యానులు దొంగిలించుకొని వెళ్ళారు. వాటి ఖరీదు రు 1000 లు వుంటున్నదని తెలుస్తున్నది.

విద్యాధరపురం, విజయవాడ

ఆర్. టి. సి. వర్క్‌షాపుల్లో కార్మిక విద్యాకేంద్రాలు

విజయవాడ, మార్చి 20

విజయవాడ విద్యాధరపురం ఆర్.టి.సి రీజినల్ వర్క్‌షాపులలో కార్మిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన కార్మిక ప్రాథమిక విద్యా కేంద్రాలు ప్రారంభింపబడ్డాయి.

కార్మికుల విద్యావసరాల క్రింద యివి నిర్వహింపబడుతున్నాయి.

ఈ సందర్భంగా ఏర్పాటయిన సభకు విజయవాడ ఆర్. టి. సి. మెకానికల్ ఇంజనీర్ శ్రీ ఇ రాజగోపాల్ అధ్యక్షత వహించారు.

రీజినల్ వర్క్‌షాపుల వర్క్స్ మేనేజర్ శ్రీ వి. సుబ్బారావు తరగతులను ప్రారంభించారు.

గుంటూరు డిపో మేనేజర్ శ్రీ ఎం. మల్లన్న, సబ్‌రీజినల్ సెంటర్ విద్యాధికారి శ్రీ పి.హెచ్. వెంకటేశ్వర్లు కూడా మాట్లాడారు.

విజయనగరం వార్తలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయనగరంలో పిల్లల మార్పిడి కేసు

విజయనగరం, మార్చి 18

విజయనగరం ప్రభుత్వ మహారాణీఘోషా ఆస్పత్రిలో గతంలో పిల్లల మార్పిడి కేసు విషయం పాఠకులకు విదితమే.

ఆ కేసుపై పోలీసువారు సుమారు 12 మంది వద్ద సాక్ష్యం సేకరించారు. అందులో డాక్టరు విమలమ్మ మినహా ఎవరూ బాధ్యులు కారనీ, ఆమె యిచ్చిన రిపోర్టు (శ్రీమతి తిరుపాస్వామమ్మ పసిబిడ్డవాడికి అపహరించిందని) సరాసరి పోలీసు, జిల్లా, మెడికల్ అధికారి, మేజిస్ట్రేటు తెలియజేశారు.

ఈ మార్పును 68 అక్టోబరు 27 మధ్యాహ్నం కనుగొన్నారనీ, ఈ మార్పుకు శ్రీమతి దయామణి (స్టాఫ్‌నర్సు) బాధ్యురాలు కావని పోలీసులు తెలియజేస్తున్నారు.

వీరిద్దరిపట్ల డాక్టరు విమలమ్మకు స్టాఫ్ నర్సు అయిన శ్రీమతి దయామణి పైన వ్యక్తిగతమైన కక్షతో ఈ రిపోర్టు చేసినట్లు ప్రజలు అనుకుంటున్నారు.

ఇబ్బందులకు గురిచేయడం జరిగిందని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు.

వ్యక్తిగత కక్షలతో రోగులను అష్టం పెట్టుకొని, నిరుపేద కుటుంబాలను అనేక బాధలకు గురిచేసి, అటు ప్రభుత్వ ధనాన్ని కాజాలని నిరుపయోగం చేసిన శ్రీమతి విమలమ్మ అనే డాక్టరుపైన జిల్లా మెడికల్ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోబోతున్నారో నగరంలో అనేక మంది ప్రజలు వేచి చూస్తున్నారు.

ఈ సందర్భంలో II టౌన్ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ మీర్ మహమ్మద్ ఎంతో శ్రమతీసుకుని ఈ కేసును దర్యాప్తుచేసినట్లు తెలుస్తోంది.

కళ్ళి నేరానికి జరిమానా

విజయనగరం కొత్తజగ్రహారంలోకిరాణా వర్తకులు శ్రీ వారణాసి సత్యారావు అనే ఆసామికి కందిపప్పులో కళ్ళివున్న నేరానికి విజయనగరం ఎడిషనల్ మున్సిఫ్ మెజిస్ట్రేటు వారు రు. 1000 జరిమానా, 6 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు యిచ్చారు.

ఈ కేసును మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టరు శ్రీ బాస్ పట్టుకున్నారు.

జి. కె. యం. స్టోర్సులో దొంగతనంచేసిన నేరస్థులకు జైలు శిక్షలు

విజయనగరం, జి. కే. యం. స్టోర్సులో 68 నవంబరు 14 వ తేదీన జరిగిన దొంగతనంలో 60 చేతి గడియారాలు, 4 కేమెరాలు, రోల్డుగోల్డువస్తువులు మొత్తంసుమారు 6 వేల రూపాయల విలువగలవి కేరళరాష్ట్రానికి చెందిన శ్రీయుతులు అబ్దుల్ జబార్, గోపాలన్, కృష్ణన్ దొంగిలించి పనికి, కాకినాడ, ఆదోని తదితర ప్రాంతాలలో అమ్మారు.

అక్కడి పోలీసుల సహకారంతో విజయనగరం 2 వ టౌన్ సబ్‌యిన్‌స్పెక్టరు వారి సిబ్బంది పట్టుకుని కేసులుపెట్టగా 69 వీరవరి 20న స్థానిక మేజిస్ట్రీటు వారు శ్రీ జబ్బార్‌కు గోపాలన్‌కు ఒక్కొక్క సంవత్సరం కృష్ణన్‌కు 2 నెలలు. జైలు శిక్షలను విధించినారు.

జూనియర్ కాలేజీకి విరివిగా విరాళాలు

తిరువూరు తాలూకా కమ్యూనిస్టు నాయకుని విజ్ఞప్తి

తిరువూరు, మార్చి 20

తిరువూరులో జూనియర్ కాలేజీ నెలకొల్పుటకు వలయు ఆర్థిక సంపత్తి కొరకు యావన్మంది విరివిగా విరాళాలు అందజేయాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావు ఒక ప్రకటనలో కోరారు.

తిరువూరుకు నలభై మైళ్ళలోపు కాలేజీ అంటూ లేదు. అందువలన విద్యార్థులు వున్నత విద్య అభ్యసించుటకు వ్యయ ప్రయాసలకోర్చి దూర ప్రాంతాలకు పోవలసి వుంటుంది

ఆంధ్ర విశ్వవిద్యాలయ కృష్ణాజిల్లా కమిషన్ తాలూకాకు దర్శించి తిరువూరులో జూనియర్ కళాశాల స్థాపనకు తమ ఆమోదముని తెలియజేసి వున్నారు. అంతేగాక కాలేజీకి అవసరమైన లేబరేటరీ లైబ్రరీకు లక్షన్నర రూపాయలు వెనువెంటనే చేకరించవలసిందిగా తెలిసి వున్నారు. సంవత్సరంలోగా మరొక లక్షన్నర రూపాయలు 20 ఎకరముల విస్తీర్ణము కలిగిన భూమి తరవరి నిర్మాణములు చేయవలసి వుంటుందని సూచించటం జరిగింది.

తిరువూరులో స్థాపించబడే యీ కళాశాల పరిసరమున వున్న ఖమ్మం జిల్లా వాసులకు కూడా ఎంతో వుపయుక్తంగా వుంటుంది. సామాన్య ప్రజానీకం వున్నత విద్యను పొందేందుకు వీలు కలుగుతుంది.

ఆధిచిన యీ అవకాశమును వినియోగించుకొని యీ నిధిని. భూమిని దాతల నుండి సమకూర్చవలసి వున్నది. అందుకు కుల, మత, రాజకీయ, ప్రాంతీయ విభేదాలుగాని, తదితర పాక్షిక దృక్పథాలకు తావీయకుండా ప్రతి ఒక్కరు తమ ఆమోదాభిలాషను వ్యక్తపరిచి వుద్యుక్తులయి నట్లయితే యిది సాధ్యపడుతుంది.

మంకపేటలో అఖిల భారత పాలసీ టీలు

మండపేట, మార్చి 20

అఖిల భారత స్థాయిలో కేంద్ర గోదాంవ్యవస్థనకౌన్సిల్‌కొత్తదిల్లీవారి ఆధ్వర్యాన పాలసీటీలు తూర్పుగోదావరిజిల్లా, మండపేటలో జరుగుతాయి.

పోటీలు తీసుకుంటారాజ దేవపుత్రులు ఈనెల 28 వ తేదీ ఆదివారాన మండపేట లోని ప్రభుత్వ పశువుల ఆస్పత్రికి తీసుకొని రావలయును.

వివరాలు: ప్రిన్సిపాల్, స్కూల్ ఆఫ్ యూనియన్ రిప్రొడక్షన్, మదనపల్లి తూర్పు గోదావరి జిల్లాను గ్రామీ పొందవచ్చును.

మంగళగిరి మోటారు కార్మికులకు వేతనాల పెరుగుదల

మంగళగిరి, మార్చి 20

మంగళగిరి మోటారు కార్మిక యూనియన్‌కు, లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు ఈనెల 11 వ తేదీన జరిగిన ఒప్పందం ప్రకారం డ్రైవర్లకు, క్లీనర్లకు నెలకు రు. 10 వేతనం పెరిగింది.

దీనితో రోజుకు 15 పైసలు పెరగటానికి అంగీకరించారు

లేబర్ కన్సీలియేషన్ అధికారి శ్రీ ఎం. రామచంద్రం సమక్షంలో సంప్రదింపులు జరిగిన సందర్భంగా ఈ నిర్ణయం జరిగింది.

మోటారు వర్కర్సు యూనియన్ తరుపున యూనియన్ అధ్యక్షులు శ్రీ వల్లూరి గంగాధరరావు, ఉపాధ్యక్షులు శ్రీ పి. రంగారావు, కార్యదర్శి శ్రీ ఎం. ఎ. ఖయ్యూమ్, సహాయ కార్యదర్శి శ్రీ గోరి వెంకటేశ్వర్లు, లారీ ఓనర్స్ అసోసియేషన్ తరుపున అధ్యక్షులు శ్రీ లంకా [illegible] మోహన్, కార్యదర్శి శ్రీ తోట [illegible] పాల్గొన్నారు.

కొత్తగూడెం బస్సులు ప్రైవేట్ ఆపరేటర్లకు కట్టబెట్టే యత్నం

విరమించుకోవాలని ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణాబ్రాంచి కార్యదర్శి హెచ్చరిక

విజయవాడ, మార్చి 20

కొత్తగూడెం డిపోనుండి నడుపబడే బస్సులను ప్రయివేట్ యజమానులకు అప్పజెప్పాలని ఆర్. టి. సి. కార్పొరేషన్ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నవి. ఈ చర్యను ప్రజల సహకారంతో కార్మికులు ఎదుర్కోగలరని, ఈ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని, ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా బ్రాంచి కార్యదర్శి శ్రీ వెల్లంకి సుబ్బారావు ఒక ప్రకటనలో కోరినారు.

సుమారు 13 సంవత్సరముల నుంచి చేయబడుచున్నవి. ప్రతిరోజు వేలాది ప్రయాణీకులు బొగ్గునలులకు, యితర రక్షణ ప్రయాణంచేస్తూ వుంటారు. ప్రతిరోజు యీ బస్సులు - 1700 కిలోమీటర్లకు మించి ప్రయాణంచేస్తూ వుంటాయి

ప్రతి రోజు బస్సులుసరైన కండిషన్‌లో మేనేజమెంటు వుండని కారణం వలన అనేక ట్రిప్పులు రద్దుచేస్తూ వుంటారు. అయినప్పటికీ ప్రతి ట్రిప్పుకూ ప్రభుత్వాధికారులచే నిర్ణయింపబడిన సంఖ్య కంటే 60 మంది ప్రయాణీకులు వరకు ఓవర్‌లోడ్ రూపంలో ప్రయాణం చేస్తున్నారు. అనేక ట్రిప్పులు రద్దుచేయబడిన రోజువారీ కలెక్షన్ రు. 1900/-నుంచి రు. 2400/- వరకు వుంటోంది. బస్సులు కూడా తక్కువగానే వుంటాయి. రోజువారీ 11 బస్సులకు ఇంత ఆదాయంవస్తున్నా కార్పొరేషన్ తగిన్పిటుగు ప్రైవేట్ యజమానుల కిచ్చుటకు చేయబోతున్న నిర్ణయానికిగల కారణం దురూహ్యం.

మొత్తం యీ సర్వీసులలో డ్రైవర్స్, కండక్టర్లు, మెకానిక్సు సుమారు 100 మంది పని చేస్తున్నారు. తిరిగి ఈ బస్సులను ప్రవేట్ యజమానులకిచ్చుట వలన వీరందరూ నిరుద్యోగులు కావలసినదే. అనేక సంవత్సరంనుంచి ప్రజానీకంచేసిన ఆందోళనకు తలవొగ్గి. జాతీయం చేసిన యీ సర్వీసును లాభాలు వొస్తున్నప్పటికి ఎందుకు ప్రైవేటు యజమానులకిస్తున్నట్లు? సర్వీసులను జాతీయం చేయబోతున్నారన్న వార్త, కార్మికులకు తీవ్ర ఆందోళన కల్గించుతోంది. గత 13 సంవత్సరాల వారి సర్వీసు ఏమయ్యేటట్లు? ఉద్యోగరక్షత లేకుండా పోతుందేమని, విచారంతోను, ఆగ్రహావేశములతోను వున్నారు.

అందువలన కార్పొరేషన్ తలపెట్టిన ఈ చర్యను వెంటనే విరమించుకోవలసినదిగా కోరుతున్నాను. కార్మికులు, కార్మికులు, ప్రజానీకం సహకారంతో కార్పొరేషన్ చేయబోతున్న యీ చర్యను ప్రతిఘటించుట తప్పనిసరి కావలదని, అందువలన కార్పొరేషన్‌కూడ అనేక చిక్కులను, ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని కార్పొరేషన్ అధికారులను హెచ్చరిస్తున్నాను.

చీరాల పోస్టుమాస్టర్ అక్రమ చర్యలు

చీరాల, మార్చి 20

చీరాల పోస్టుమాస్టరు శ్రీ సోమయ్య అక్రమ చర్యలనుగురించి విశాలాంధ్రలోని ప్రకటనను అయినవూచి, తంగుడుపాడి తన తప్పులను కప్పిపుచ్చుకొనడానికి విజారుపడి కొంత మంది తపాలా ఉద్యోగులమీద తప్పుడు కంప్లైంట్లు ఇవ్వమని పట్టణంలోని కొంత మందిని ప్రాధేయపడుచున్నాడు. వీరి వైఖరికి నిరసనగా పట్టణ క్లర్కుయూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు పోస్టుమాస్టర్ జనరలుకు అసమ్మతి తెలుపుట జరిగింది.

మీరు చీరాల పోస్టుమాస్టరుగా వచ్చిన తదనంతర చీరాల పోస్టాఫీసులో 15 సంవత్సరముల నుండి పెరిపోన్ కాలుమీద ఆధారపడి జీవించుచున్న శ్రీ రామదాసును అక్రమంగా తీసివేసినారు. అలాగే 18 సంవత్సరముల నుండి పని చేయుచున్న స్వీపరును కూడా తొలగించారు.

గతంలో మీరు పోస్టుమాస్టరుగా పనిచేయుచున్నపుడు. నిష్కారణంగా స్వీపరును తీసివేసినందుకు అప్పీలు అప్పీలు సూచించినందుకు వంటగా. వారు తిరిగి ఉద్యోగము ఇవ్వనందే ఉత్తరువులు వేసినా వాటిని అమలు జరుపలేదు

ఈ విధంగా చిన్నచిన్న ఉద్యోగస్తులు కడుపుకొట్టడాన్ని పట్టణప్రజలు నిరసిస్తున్నారు

దొంగకరెన్సీనోట్ల ముఠా అరెస్టు

(విశాలాంధ్ర విలేకరి) — తిరుపతిలో

తిరుపతి, మార్చి 20

కరెన్సీనోట్లు చూపించి అమాయకులను మభ్యపెట్టి, మోసగించి వేలకు వేలు డబ్బు కాజేస్తున్న ఒక దుండగుల జట్టును తిరుపతి పోలీసులు పట్టుకున్నారు.

తెనాలి వాస్తవ్యులు శ్రీ వాకలి శీనయ్య, విజయవాడ అంబాలపేట హనుమంతరావు, చీరాల మునిసిపల్ బిల్లు కలెక్టరు దొడ్డపనేని రాజు, పద్మి వెంకటరమణ, సత్యనారాయణ, పిచ్చయ్య, రిటైర్డు పోలీసు రైల్వే హెడ్ కానిస్టేబిల్, గుంటూరు రమణయ్య కడప చిత్తూరుజిల్లా పుంగనూరు తాలూకా చెరువు వారిపల్లెరైతు శ్రీరామచంద్రారెడ్డికి అయిన రు. 10 నోటు యిస్తే తాము 20 వేల కొత్త కరెన్సీ యిస్తామని మభ్యపెట్టారు.

ఇందుకుగాను శ్రీరామచంద్రారెడ్డి నుంచి చెరువువారిపల్లెలోనే అడ్వాన్సుగా రు. 4 వేలు వారం క్రితమే తీసుకున్నారు వి గిరిగా డబ్బు రామచంద్రారెడ్డి నుంచి తిరుపతిలో ఈ నెల 11 వ తేదీ సాయంత్రం తీసుకొని తాము 20 వేల కరెన్సీ నోట్లను పెట్టెలు రామచంద్రారెడ్డికి అక్కడే అప్పగిస్తామన్న ఒప్పందం ప్రకారం యీ ముఠా ఒకటొకటిగా ఈ నెల 11 వ తేదీన తిరుపతికి వచ్చారు

వారం క్రిందటనే 4 వేలు యిచ్చిన రామచంద్రారెడ్డి యీ దుండగులు ఆశ పెట్టిన యీ విషయాన్ని తిరుపతి తూర్పు పోలీసుస్టేషన్ వారికి తెలియజేశారు. తిరుపతి తూర్పు పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ గోవిందరాజులు శ్రీ నారాయణస్వామి అతి చాకచక్యంగా 11వ తేదీన దీక్షితపురానికి పాంథశాల్యు. శ్రీ కనకం హనుమంతరావు. శ్రీ మన్నవలేటి వేణుగోపాల్. శ్రీ ఎం. వెంకటేశ్వరరావులు సంప్రదింపులో పాల్గొన్నారు.

ఈ సమావేశం రెండు సంవత్సరాలు ఆపకుండా పనుచుంది.

ఈ సమావేశానికి పూర్వం రు 105 నుండి రు. 115 వరకు జీతాలు పైనపున్న డైరెక్టర్లు రు 10 లు పెరుగుతుంది. క్లర్కులకు రు. 50 లభిస్తుంది.

కాంతోనూ యీ ముఠాను పట్టుకొని అరెస్టు చేయగలిగారు. అరెస్టు ఆనందం తరువాత యీ ముఠా కాయిలో దొరికిన పెట్టెలో నిండుగా రంగు పొట్టు. పొట్టు పైన రాశి కాగితాలు. ఆ కాగితాలపైన అయిదు, పది, నూరు రూపాయల నోట్లు కొద్దిగా వున్నాయి. వారితోపాటు పెట్టెలు, కాపలు పోలీసులు స్వాధీనం చేసుకుని వీరపై కేసులు దాఖలుచేసినట్లు పోలీసువారు తెలియజేశారు.

గిద్దలూరులో అగ్నిప్రమాదాలు

అగ్నిమాపక యంత్రాలకై విజ్ఞప్తి

గిద్దలూరు, మార్చి 20

గిద్దలూరులో ఈనెల 11 వ తేదీన ఒకే సమయంలో రెండు ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించాయి.

గత సంవత్సరం జనవరి నుండి నవంబరు వరకు గిద్దలూరు తాలూకాలో అగ్ని ప్రమాదాలు సుమారు 400 ఇళ్ళు కాలిపోయాయి. ఈ సంవత్సరం ఇప్పటికే 178 యిళ్లు నష్టమయ్యాయి.

ఈ నెల 11 వ 2 ప్రమాదాల్లో మొత్తం 62 యిళ్ళు కాలిపోయాయి.

ఆ సందర్భంగా అగ్నిమాపక యంత్రాలకై నందాలకు కాల్ చేయగా అప్పుడు అవసరమైన అగ్నిప్రమాదం సంభవించి నందున వారు రాలేక పోయినట్లు తెలుస్తున్నది.

కర్నూలుజిల్లా, గిద్దలూరు, మార్కాపురం తాలూకాల్లో అగ్నిమాపక యంత్రాలకై విజ్ఞప్తి చేసింది.

రేడియో

శనివారం మార్చి 22

శక 1890 ★ చైత్రం 1

విజయవాడ

957.1 మీ (940 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని - శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమ్; 6.40 అం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా; 7.15 సంగీత శకలం - దేశభక్తిగీతాలు; 7.30 పాలవెల్లి; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 వి. జయలక్ష్మి; 9.40 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వాద్య బృందం; 1.30 ఆం. వా; 1.40 పసిడి పంటలు; 1.50 తె. వా; 2.00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 వి. జయలక్ష్మి; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 మోతీగుండ రామాయణ కీర్తనలు; 6.30 కల్పలత; 7.00 తె. వా; 7.15 పంట సీమలు; 7.45 నాటక సప్తాహం; 8.45 హిం. వా; 9.00 ఆం. వా; 9.15 సమస్యాపూరణం; 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమము; 11.00 ఆం. వా; 11.05 జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

62.50 మీ (4800 కిలో సై)

ఉదయం. 6.30 వందేమాతరం, మంగళ ధ్వని; 6.35 భక్తిరంజని; 7.00 తె. వా; 7.15 సంగీతశకలం; 7.30 తె. పుష్ప; 7.45 వంశీ కీర్తనం; 7.55 సూక్తిముక్తావళి; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 వి. రిలే; 8.40 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 ఆర్. కె. శ్రీకంఠన్; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణసూచన, మీకుకోరినపాటలు; 2.30 బాలానందం; 3.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్ - కడపలకు మాత్రమే); 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారము; 6.30 (గ్రామసీమలు; 7.00 తె. వా; 7.15 విజుగుబాట; 7.30 చిత్రసీమ; 7.45 రేడియో నాటక సప్తాహం - రోడ్ సైడ్ రోమియో; 8.35 వి.ఎస్ అనంతరావు వీణ; 8.45 హిం. వా; (కడప, విశాఖపట్టణాలకు మాత్రమే); 9.00 ఆం. వా; 9.15 సమస్యాపూరణం; 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం - హిందీ సంగీతం; 11.00 ఆం. వా; 11.05 వాతావరణ సూచన; జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

383.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 అం. వా; 6.45 ప్రాదేశిక సంగీత; 7.00 భక్తిగీత; 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 చిత్రపటే సే; 2.10 ఉ. వా; 2.20 కన్నడ కార్యక్రమం; 2.45 మరాటీ కార్యక్రమం; 3.10 ప్రసారసమాప్తి.

రాత్రి: 8.00 లాల్‌గిరిజీ - తల్లా; 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.25 లాల్‌గిరిజీ-తల్లా; 8.45 హిం. వా; 9.00 చిత్రపటే సే; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 పాశ్చాత్య సంగీతం; 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళ ధ్వని; 7.00 తె. వా; 7.15 సంగీతమంజరి, తుంటపాల వెంకటేశ్వరరావు; 7.30 తిరువాన్మియూర్ కోయిర్ రూపకం; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 ప్రసారసమాప్తి.

(211.3 మీ 1420 కి. సై)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 ఆం. వా; 1.40 వాద్యగోష్ఠి; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం; 6.00 ఆం.వా; 6.05 ప్రాంతీయ రేయిదిగా; 6.30 'రసమయి' - సాహిత్య కార్యక్రమం; 7.00 తె. వా; 7.15 వాద్య సంగీతం; 7.30 చిత్ర గానం; 8.00 గీత మాలిక; 8.15 రేడియో న్యూస్ రీల్; 8.25 పామాలై; 8.45 హిం. వా; 9.00 ఆం. వా; 9.15 దిల్లీ నుండి రిలే; 9.30 పాశ్చాత్య సంగీతం; 11.00 ఆం. వా; 11.05 వాతావరణ సూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

వరంగల్ జిల్లా వార్తలు

[విశాలాంధ్ర విలేకరి]

"ఒకరోజు కార్మిక శిక్షణ" తరగతి నిర్వహణ

వరంగల్, మార్చి 19

వరంగల్ మిల్ కాలనీలో ఈనెల 4వ తేదీన శ్రీ వై. రాములు (వర్కర్ టీచర్) అధ్యక్షతన "ఒక రోజు కార్మిక శిక్షణ" తరగతి నిర్వహించబడింది.

ఈ తరగతికి వరంగల్ వర్కర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ శ్రీ కె. శేషన్న అధ్యక్షత వహించారు. శ్రీ వై. రాములు ప్రారంభించారు.

ఈ సందర్భంలో శ్రీ యం. కృష్ణమూర్తి (వరంగల్) ప్రముఖ క్రెడ్ యూనియన్ నాయకులు) ప్రసంగిస్తూ, భారత వారిశ్రామిక వివాదాల చట్టం ముఖ్యాంశాల గురించి వివరించారు.

తరగతికి 38 మంది హాజరు అయినారు.

కాశీబుగ్గలో సబ్-పోస్టాఫీసు ప్రారంభం

వరంగల్ కాశీబుగ్గ ప్రాంతంలో (కాశీబుగ్గ రోడ్డు సెంటర్ వద్ద) గత నెలలో పోస్టు ఆ

విశాలాంధ్ర

1969 మార్చి 21 శుక్రవారం

కాంగ్రెసులో ముసలం

వరుసగా బీహారు మంత్రివర్గాల పరువు మంటగలిపిన దిట్ట రాంఘర్ రాజా! లక్ష ఎకరాల భూములను, వందకోట్ల ప్రజా ద్రవ్యాన్ని గుటకాయస్వాహా చేసిన బృహత్ తిమింగలం అతడు.

మధ్యంతర ఎన్నికలలో ఓడిన బీహారు కాంగ్రెసుపార్టీ ప్రజల తీర్పుకు తిలోదకాలిచ్చింది. కాంగ్రెసు అధ్యక్షుని అనుమతితో రాంఘర్ రాజా భాగస్వామ్యంతో బీహారులో కాంగ్రెసు మంత్రివర్గ మేర్పడింది.

కాంగ్రెసు పాలనలో పర్మిట్లను, లైసెన్సులను స్వాహా చేయడంలో మొనగాళ్లు బిర్లాముఠా! తమ పెట్టుబడిని ఇరవై యేళ్ళలో ఇరవై రెట్లకు మించి పెంచుకున్న ప్రబుద్ధులు.

వీరిపై వచ్చిన ఆరోపణలను విచారించేందుకు కమిషన్‌ను నియమించాలని అన్నిపార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు కోరారు. ఐతే ఎన్నికల నిధుల కొరకు బిర్లాలపై ఆధారపడుతున్న కాంగ్రెసు అధినేతలు, ప్రజలఘోషను తృణీకరించారు

ఈ రెండు సమస్యలూ తీవ్రమైనవే! అందుచేత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో సైతం కీచులాటలు తప్పలేదు. రాంఘర్ రాజాను బీహారు మంత్రివర్గంలో చేర్చుకున్నందుకు అసమ్మతిగా సుబ్రహ్మణ్యం రాజీనామా ప్రకటించారు. ముఖ్యులతో సంప్రదించాకనే అనుమతించానని నిజలింగప్ప అంటున్నారు. ఇతరులు నోరుమెదపలేదు. నిజం ఎవరికెరుక?

బిర్లాముఠాకు రాయితీలు ఇచ్చినందుకు ఆర్థిక మంత్రిని పార్లమెంటులో చంద్రశేఖర్ నిగ్గతీశారు. నిజమాడితే నిష్టురంగదా! అతడిపై శిక్షణాచర్య తీసుకోకపోతే పదవులన్నిటినుండి రాజీనామాయిస్తానని ఉపప్రధాని బెదరించుతున్నారు.

ఇందువల్ల కాంగ్రెసు అధినేతల్లో ముఠా తగాదాలు పరాకాష్ఠరూపం ధరించాయి. కాంగ్రెసు వర్కింగ్ కమిటీలోనూ, కేంద్ర మంత్రివర్గంలోనూ ప్రస్తుతం ప్రజ్వరిల్లిన ఈ రభసవల్ల ఆ పార్టీ పునాదులే ధ్వంసం కావచ్చునని గుత్త వ్యాపార పత్రికలన్నీ వాపోతూ సంపాదకీయాలు వ్రాస్తున్నాయి. లాలూచీ పడేందుకు కాంగ్రెసు అధినేతలమధ్య మంతనాలు నిరంతరంగా సాగుతున్నాయి.

రాంఘర్ రాజా బదులు అతడి కుమారుని మంత్రి పదవిలోకి తీసుకోవడం, సూక్ష్మంలో మోక్షమన్న చందంగా ఒక రాజీ బేరమట! బిర్లాముఠా మోసాలపై విచారణలేకుండా, మురారీజీ ప్రతిష్టను కాపాడేందుకు చంద్రశేఖర్‌పై నామమాత్రపు చర్యలతో సరిపుచ్చుకోవడం మరో ప్రతిపాదనట!

ఈ కుంభకోణాలతో కాంగ్రెసు అధినేతలు తాత్కాలికంగా తమలోని కీచులాటలను సర్దుకోవాలని సతమతమౌతున్నారు. కాని వాటి ద్వారా ఆ భీషణ సమస్యలుమాత్రం పరిష్కారం కానేకావు.

ఏమంటే బీహారు మంత్రివర్గంలో బాబున్నా, కొడుకున్నా సారస్వతంతాడు రాంఘర్ రాజా చేతుల్లోనే వుంటుంది. చంద్రశేఖర్‌పై చర్య ఎలాంటిదైనా కేంద్రప్రభుత్వంపై బిర్లా ముఠా పెత్తనం ఎప్పటివలెనే సాగిపోతుంది.

అందుచేత కాంగ్రెసు అధినేతల రాజీమంతనాలు ఒకవేళ ఫలించినా, ప్రజలను మాత్రం ఏ విధంగానూ సంతృప్తిపరచవు. కాంగ్రెసు పరువు ప్రతిష్టలు మాత్రం 'ఏక్కడవేసిన గొంగళి అక్కడే' అన్నచందంగా వుంటాయి.

త్రాగుడు తగ్గే ప్రమాదమా?

కేరళలో కల్లుత్రాగుడుపై మోజు తగ్గిపోయినట్లుగావుందని రెవిన్యూ మంత్రిణి శ్రీమతి గౌరీథామస్ రాష్ట్ర అసెంబ్లీలో వ్యాఖ్యానించారు. అందుకు ఉదాహరణగా క్రిందటి సంవత్సరం కంటే ఈ వత్సరం కల్లు దుకాణాల వేలంవల్ల వచ్చే ఆదాయం తగ్గిపోయిందని నిరూపించారు. అనేక దుకాణాల వేలంపాట విలువ పడిపోగా, కొన్ని దుకాణాలకు పాటదార్లే దొరకలేదట!

మద్యనిషేధ చట్టం అమల్లోవున్న ప్రాంతాలలో ప్రభుత్వోద్యోగులు తమ కృషివల్ల త్రాగుడు దురభ్యాసం తగ్గిపోయిందని నిరూపించేందుకు పెట్టిన కేసులు, జైళ్ళకు పంపిన నేరస్తుల సంఖ్యలను ప్రకటించడం మామూలు! అలాగే నిషేధ చట్టం రద్దు చేసి, కల్లుదుకాణాలు వేలం పెట్టిన తర్వాత కూడ క్రమంగా త్రాగుబోతులకు కల్లుపై మోజు తగ్గిందంటే తమ శాఖకు గౌరవంగా శ్రీమతి గౌరీ ఎంచడం లేదుగదా?

బహుశః అసలు సంగతి వేరై వుండవచ్చు! నిషేధ చట్టం అమల్లో వున్న రోజుల్లోనే దొంగసారా కాపు పరిశ్రమకు, చాటుగా కల్లుసారాఅమ్మకాలకు రహస్య మార్గాంతారాలన్నీ ఏర్పరచుకున్న గుత్తవ్యాపారులున్నారు. ప్రొహిబిషన్ శాఖ ఉద్యోగులనే గాక న్యాయశాఖను కూడ ఆ పెద్దమనుష్యులు ఆకట్టుకోగలిగారు. నిషేధ చట్టం రద్దయినంత మాత్రాన రహస్య మార్గాంతరాలను, వాటివల్ల లాభంపొందే ప్రబుద్ధులు వదులుకోరుగదా! ఆ దొంగ వ్యాపారం సాగుతుంటే ప్రభుత్వ లైసెన్సులను వేలం పాడిన దుకాణాలు నష్టంరావడంలో ఆశ్చర్యమేముంది? వేలంపాట మొత్తాలు తగ్గి, ప్రభుత్వాదాయం పడిపోవడంలోనూ వైచిత్రం వుండదు!

సమగ్ర పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి

బూర్గుంపాడు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ డిమాండ్

బూర్గుంపాడు మార్చి 20

పోచంపాడు సమగ్ర ప్రాజెక్టు నిర్మించితే ఖమ్మం జిల్లాలో 3 లక్షల ఎకరాలు సాగులోనికి వస్తాయి. దీనిలో ఎక్కువ భాగం బూర్గుంపాడు తాలూకాలో సాగయ్యే అవకాశముంది. కాన సమగ్ర ప్రాజెక్టు పథకం నిర్మాణం వెంటనే ప్రారంభించాలని బూర్గుంపాడు తాలూకా కమ్యూనిస్టు పార్టీ మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఖమ్మం జిల్లా బూర్గుంపాడు తాలూకా కమ్యూనిస్టు పార్టీ మహాసభ యీ నెల 8 వ తేదీన గోపాలపురం (మెట్టగూడెం) గ్రామంలో జరిగింది. మహాసభకు శ్రీ మండెపూడి గోపయ్య అధ్యక్షత వహించారు. తాలూకాలో వున్న 100 మంది పార్టీ సభ్యుల్లో 95 మంది, మరొక 30 మంది పార్టీ శ్రేయోభిలాషులైన రైతు పెద్దలు మహాసభలో పాల్గొన్నారు.

తాలూకా పార్టీ పరిస్థితిని. కార్యకర్తలు పడిన ఇబ్బందులను, భూస్వాముల దౌర్జన్యాలను గురించి. జిల్లాసమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ వానిరెడ్డి వెంకటపతి వివరించారు.

తరువాత ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ నల్లమల గిరి ప్రసాదరావు రాజకీయ రిపోర్టు యిచ్చారు. జిల్లా సమితి కార్యదర్శి, సహాయ కార్యదర్శులైన శ్రీ పి. నాగేశ్వరరావు. శ్రీ రేగళ్ళ చెన్నారెడ్డి తమ సందేశాలిచ్చారు.

తదుపరి తాలూకా ప్రజలకు ప్రభుత్వం కల్పించవలసిన సౌకర్యాలు గురించి. ప్రజలనుభవించే బాధలను గురించి తాలూకా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ మందలపు వెంకటేశ్వరరావు ప్రవేశపెట్టిన తీర్మానాలు మహాసభ ఆమోదించింది.

రహదారీ సౌకర్యాలు

కాంగ్రెసు ప్రభుత్వం వచ్చి 21 సంవత్సరాలొతున్నప్పటికీ యీతాలూకాలో నేటికీ రహదారీ సౌకర్యాలు కలిగిందలేదు. అడవి ప్రాంతంలోని ప్రజలు ఎంతో అవస్థలకు గురౌతున్నారు.

బూర్గుంపాడు నుంచి వరంగల్ జిల్లాను కలిపే పెద్ద రహదారి 100 మైళ్ళ పొడవుకలిగిన ఏటూరు, నాగారం రోడ్డు నిర్మించాలని ప్రజలు గత 15 ఏండ్లుగా ఆందోళన చేస్తుండగా యీ రోడ్డునుప్రారంభించి 6 సంవత్సరాలొతున్నప్పటికీ మట్టి రోడ్డు నిర్మాణంకూడా సంగవరకు కాలేదు.

యీ రోడ్డు నిర్మాణం జరిగినట్లయితే బూర్గుంపాడు నుంచి వరంగల్ జిల్లాకు ప్రజల రాకపోకల సౌకర్యం ఏర్పడి యీ ప్రాంతం ఎంతగానో అభివృద్ధిచెందే అవకాశంవుంది కావున ప్రభుత్వం ఈ రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని తీర్మానించారు.

మైనరు ఇరిగేషన్ పథకాలు

అడవి ప్రాంతంగావుండి వెనుకబడివున్న యీ తాలూకాలో 21 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి పథకాలు కొనగింపలేక పోయింది. చిన్న చెరువులుగాని, ఆనకట్టలుగాని నిర్మించుటలో పూర్తిగా అన్యాయం జరిగింది

కూనారం వద్ద "రేగులగండి ప్రాజెక్టు" నిర్మాణం గావించిన ఎడల వేల యకరాల మాగాణి సాగవుతుంది, అలాగే మిట్టపల్లి, లోగ్గూడెం గ్రామాల నానుకొని "గర్రపేరు" ఆనకట్టను నిర్మిస్తే ఎగిదేయ, కొండాయగూడెం, పేరంటాల చెరువుల క్రింద గ్యారంటీగా సాగవడమే గాక అదనంగా మాగాణి సాగవుతుంది.

పురాతన కాలంనాటి తీగలచెరువు గండిని పూడ్చి పక్కా మరమ్మతు చేయించినయెడల అశ్వాపురం. జగ్గారం, మిట్టగూడెంగ్రామాల ప్రజలకు శాశ్వత నీటివసతులు ఏర్పడుతుంది. దీని నిర్మాణానికై ఇప్పటికే ఎస్టిమేటు జరిగి డబ్బుకూడా మంజూరు అయ్యింది కాని ప్రభుత్వం ఇంతవరకు నిర్మాణానికి పూనుకోలేదు.

ఈ ప్రాంతంలో అనేక గ్రామాల ప్రజలకు జీవనాడి అయిన "తుమ్మలచెర్వు" పురాతనకాలంనాటి కట్టడాలను తిరిగి "రీమోడల్" చేస్తూ తగిన మరమ్మతు గావిస్తే, ప్రస్తుతం సాగయ్యే మాగాణికన్న యింకా కొన్ని వేల ఎకరాల భూమికి గ్యారంటీ పారుదల లభిస్తుంది. దీని నిర్మాణానికి కూడా మంజూరు అయిన డబ్బును ప్రభుత్వం ఖర్చుపెట్టడంలేదు. అలాగే కృష్ణసాగరం చెరువు యింకా అభివృద్ధిపర్చినయెడల రెడ్డివాలెం, బూర్గుంపాడు వరకు పొలాలన్నీ మాగాణి అవుతవి.

ఫారెస్టు భూములు

యీ తాలూకాలో సాగుకు లాయకి అయిన భూమి వేలయకరాలు ఏడాపుగా ఏడివున్నది. దీనిలో చాలా భాగం పేదప్రజలు సేద్యం చేసుకుంటూ వున్నారు. ఈ భూములపైన పట్టాలు యివ్వమని ఆందోళన చేస్తుండగా అలాచేయకుండా ప్రభుత్వం ఫారెస్టు విస్తరణా పథకం క్రింద కొత్తలైన్లు వేస్తూ అభివృద్ధిని అటుకనపడుస్తున్నారు. దీనిమూలాన ఇప్పటికి సాగు చేస్తున్న భూములుకూడా పోయే ప్రమాదం వుంది. నూతనంగా సర్వే నెం. 79 లో అమ్మగారిపల్లి, నూతనంగా వేయబడిన ఫారెస్టులైను రద్దుపర్చి దానిలోవలవున్న 12 వందల యకరాల భూమిని పేదప్రజలకు ముఖ్యంగా గిరిజనులకు పట్టాలు యివ్వాలని తీర్మానించారు.

తునికిఆకు కోతకూలి

ఈ తాలూకాలో ప్రతి ఏటా తునికి ఆకు కాంట్రాక్టర్లు వేలరూపాయలు గడిస్తూ అస్తమానం ఆకు కోతకూలీలకు చాలా అన్యాయం చేస్తున్నారు. ఈ సంవత్సరం 100 ఆకులు గల కట్టకు 10 పైసలు కూలి సంపాదన కోసం సంఘటితపడాలని గాలి కట్టలుగాని, పారు కట్టలుగాని వదలరాదని నిర్ణయిస్తూ తీర్మానించారు.

"ప్రత్యేక తెలంగాణా" నినాదం ఖండన

ఎన్నో త్యాగాలుచేసి సాధించుకున్న "విశాలాంధ్ర" రాష్ట్రాన్ని దుక్కచిక్కలుచేసి తెలంగాణాతనే నిర్చివేసే ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని కొందరు స్వార్థపరులు మాత్రమే లేవనెత్తారు. యీ నినాదాన్ని యీ సభ పూర్తిగా ఖండిస్తూ, తెలంగాణా హక్కుల రక్షణకోసం ఆందోళన సాగించేందుకు నిర్ణయిస్తూ తీర్మానించారు.

నూతన కమిటీ

తరువాత యీ క్రిందివారితో నూతన తాలూకా సమితికార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా శ్రీ మందలపు వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ అడుసుమిల్లి వీరభద్రరావు, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు మండెపూడి గోపయ్య, పడ్డెంపూడి వెంకటేశ్వరరావు, దొంతి సీతారామయ్య, కొటసాని చినరాంరెడ్డి, యిప్పారపు వెంకటబుచ్చయ్య, కిలగొట్లు కోటిరెడ్డి, పూకె యర్రయ్య గారలతోపాటుగా మరొకరినికూడా తీసుకొనుటకు నిర్ణయించారు

ఆ రాత్రి జరిగిన బహిరంగసభకు శ్రీ మండెపూడి గోపయ్య అధ్యక్షత వహించారు. మూడువేలమంది ప్రజలు హాజరయ్యారు. సభలో శ్రీ నల్లమల గిరిప్రసాదరావు, పి. నాగేశ్వరరావు, వానిరెడ్డి వెంకటపతిలు ప్రసంగించారు. శ్రీ కోనూరు పున్నయ్య రాజకీయ హరికథ, శ్రీ వనం కృష్ణయ్య బుర్రకథ, శ్రీ కూకుడు నర్సయ్య గానం. మొదలగు వైజ్ఞానిక కార్యక్రమాలు మగిసే వరకు తెల్లవారుజాము 4 గంటలదాకా ప్రజలు వుండి తిలకించారు.

4 లక్షల పార్టీ నిధి

బూర్గుంపాడు తాలూకాలో రు 4000 నిధి సమర్పణ

ఖమ్మం, మార్చి 20

రాష్ట్రకమ్యూనిస్టుసమితి యిచ్చిన నాలుగు లక్షల పార్టీ నిధిక్రింద బూర్గుంపాడు తాలూకాలో 4వందల రూపాయలుమాత్రమే వసూలు చేయగలము మొదట అందనా వేసుకొని కార్యరంగంలో దిగారు. నిధివసూళ్ళ సందర్భంలో జిల్లాకమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ రేగళ్ళ చెన్నారెడ్డి జిల్లాలైకుసంఘాధ్యక్షులు శ్రీవానిరెడ్డి వెంకటపతి తాలూకా ఆర్గనైజింగ్ కార్యదర్శిగావున్న శ్రీ మందలపు వెంకటేశ్వరరావు బయలుదేరి ప్రజలవద్దకువెళ్ళి అభ్యర్థించగానే 5 రూపాయలు మొదలు 500 దాకా ధారాళంగా యివ్వగా మొత్తం నాలుగు వేల రూపాయలు వసూలయింది.

నిధి వసూళ్ళ సందర్భంలో అయా గ్రామాలస్థానిక కార్యకర్తలు పాల్గొని ఆదర్శకృషి సల్పారు. ఉమ్మడి పార్టీవున్నప్పుడు కూడా యీ తాలూకాలో ఇంత నిధివసూలు కాలేదు. వసూలయిన నిధి యావత్తూ తాలూకా మహాసభ ఖర్చులుపోను మిగతాదంతా యీనెల 8 వ తేదీనాడు జరిగిన తాలూకా మహాసభ సందర్భంలో నిధి బహిరంగసభలో రాష్ట్ర సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ నల్లమలగిరి ప్రసాదరావుకి సమర్పించారు.

రు. 100 లకు దొంగ సర్టిఫికెట్లు

గుంటూరు ఆర్. ఎం. ఎస్. అధికారి అవినీతిచర్య

గుంటూరు, మార్చి 20

కేంద్ర ప్రభుత్వోద్యోగులు సెప్టెంబరు 19 సమ్మె చేసిన సందర్భంలో వాలంటీర్లుగా పనిచేశారని 20 మంది మీద ఆర్. యమ్. యస్. ఇన్‌స్పెక్టరు శ్రీ యస్. యస్. వి. ఆర్. కె. శర్మ గుంటకల్ ఎ. జి. డివిజన్ సూపరింటెండెంటుకు రిపోర్టు పంపారు.

గుంటకల్ సూపరింటెండెంటు తమవద్దకు వచ్చిన ఈ వాలంటీర్లను 11 వ తేదీనజరిగిన ఇంటర్వ్యూలో కొన్ని ప్రశ్నలు వేశారు. వారిలో చాలమంది వాలంటీర్లుగా పని చేసినవారు కారని. అలాంటివారు ఎనిమిదిమంది మాత్రమేననీ, మిగిలిన వారివద్ద శ్రీ శర్మ రు. 100 దొబ్బున ముడుపుతీసుకొని దొంగ సర్టిఫికెట్లు ఇచ్చారని వాలంటీర్లు చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం యీ ఇన్‌స్పెక్టరు కేసు మూసివేయుటకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. (వి. వి.)

లస్కర్లకు జీతాలు రానిస్థితి

సామర్లకోట పి. డబ్ల్యు. డి. సూపర్‌వైజర్ దుశ్చర్య

పెద్దాపురం, మార్చి 20

పెద్దాపురం. యేలేరు పి. డబ్ల్యుడి. డివిజన్ సామర్లకోట సెక్షన్‌కోని తిమ్మాపురంలో శ్రీ పోలవరపు పాపయ్య, నవర గ్రామాన శ్రీ వసువులేటి సూరయ్య అనే లస్కర్లకు 6 నెలలుగా జీతాలు చెల్లింపలేదని తెలుస్తున్నది.

అలా చెల్లింపకుండుటకు కారణంఏమిటో వారికి తెలియజేయలేదు. ఎలాంటి నోటీసులు యివ్వలేదు.

సామర్లకోట సెక్షన్ పి.డబ్ల్యుడి. సూపర్‌వైజర్ శ్రీ తిక్కిరెడ్డి సత్యనారాయణ వారిని కేవలం ఉద్యోగంనుండి కొలగించాలనే దురుద్దేశంతో ఈ చర్యకు పూనుకున్నట్లు తెలుస్తున్నది.

ఇంత జరిగినా ఆ లస్కర్లు డ్యూటీకి వెళ్తూనే వున్నారు.

వారు ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి పరిష్కారం జరుగలేదనీ, అందుచేత వారు ప్రజాప్రతినిధులలోనూ ఈ విషయం విన్నవించినట్లు తెలుస్తున్నది.

శ్రీ ఎం. వి. రామారావు. కార్యదర్శి 'నటనాలయ' 4/ఎ, యూనియన్ టి-4 ఓల్డుసెటిల్‌మెంటు, ఖర్గపూర్‌కు వ్రాసి, పొందవచ్చును. ఎంట్రీలు చేరవలసిన అఖరు తేదీ ఏప్రియల్ 15.

రాజమండ్రి మున్సిపల్ స్కూళ్ళకు భవనాలు

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, మార్చి 20

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిలు సాధారణ సమావేశం ఇటీవల చైర్మన్ శ్రీ పోతులపాటి వీరభద్రరావు అధ్యక్షతన జరిగింది. అందులో 7, 9 వ వార్డులలో రెండు స్థలములు బిల్డింగులతోసహా సంప్రదింపులద్వారా మునిసిపాలిటీ ఎలిమెంటరీ స్కూళ్ళకోసం కొనాలనీ 19 వ వార్డులో కంచుమర్తి వారి కుటుంబానికి చెందిన పెద్ద ఖాళీస్థలమూ, మునుపు హైస్కూలు నడిపిన బిల్డింగూ కంపల్సరీ ఎక్విజిషన్‌ద్వారా మునిసిపాలిటీ సంపాదించి అందులో ఒక మునిసిపల్ హైస్కూలు నడపాలనీ నిర్ణయించడం జరిగింది.

సభలు - సమావేశాలు

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమావేశం లోగడ తెలియజేసినట్లు మార్చి 23 న జరగదు. తిరిగి ఎప్పుడు జరిగేదీ తరవాత తెలియపరుస్తామని జిల్లా సమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య తెలియజేస్తున్నారు.

* * *

హుజూర్‌నగర్ తాలూకా యువజనసంఘ కార్యవర్గ విస్తృత సమావేశం ఈ నెల 22వ తేదీన హుజూర్‌నగర్ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

గన్నవరం తాలూకా కమ్యూనిస్టుసమితి సమావేశం ఉయ్యూరులో ఈనెల 22 వ తేదీ పగలు 2 గంటలకు ప్రారంభమై, రాత్రికి గూడ జరుగుతుంది.

పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

భీమవరం, మార్చి 20

భీమవరంలో లారీట్రాన్సుపోర్టు వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం ఇటీవల కోపల్లెవారి సత్రంలో జరిగింది.

ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. కవర్తి, అధ్యక్షత వహించారు.

తర్వాత శ్రీ మహమ్మద్ మీరా, స్థానిక ట్రేడ్‌యూనియన్ల, అసోసియేషన్లసమన్వయ కమిటీ కన్వీనరు శ్రీ హైదర్ మొహిద్దీన్, పోస్ట్‌అండ్ టెలిగ్రాఫ్‌యూనియన్ నాయకులు శ్రీ ఎస్. నాగేశ్వరరావు, మాట్లాడారు.

మహమ్మద్‌మీరా, హైదర్ మొహిద్దీన్‌లను వర్కింగ్ కమిటీ సభ్యులుగా తీసుకొని శ్రీ యుతులు తానింకి సీతారామాంజనేయులు, ఇడాకుల కృష్ణ, హైదర్ మొహిద్దీన్, మహ్మద్ మీరా, కలిదిండి వెంకట సత్యనారాయణరాజా (గాంధి) లతో సంప్రదింపుల కమిటీని నియమించారు.

అదనపు పన్నులను ప్రతిఘటించండి

ఏలూరు సమావేశంలో వివిధసంఘాల తీర్మానం

ఏలూరు, మార్చి 19

పట్టణ విద్యార్థి ఫెడరేషన్ యాజమాన్యమున స్థానిక ఎన్. జి. వో. హోమ్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్టును తర్పించుటకు వివిధ పార్టీల, ట్రేడ్‌యూనియన్ల ప్రజాసంఘాల సమావేశానికి ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి. వి. యస్. వర్మ అధ్యక్షత వహించారు.

సమావేశంలో పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్, యన్. జి. వో. అసోసియేషన్, ఆర్. టి. సి. యూనియన్, కాలేజి టీచర్సు అసోసియేషన్, టీచర్సు గిల్డు, ఎలిమెంటరీ టీచర్సు ఫెడరేషన్, స్టేట్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్, టెలిఫోన్ ఎంప్లాయీస్, టెలిఫోన్ నార్మల్ తరగతి ఉద్యోగుల సంఘాలు, హాస్పిటల్ ఎంప్లాయీస్ యూనియన్, కమ్యూనిస్టుపార్టీకి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలవారిని ఆహ్వానించడం జరిగింది.

సమావేశంలో కేంద్ర బడ్జెట్టును గురించి పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తంజేసిన తరువాత, ఆమోదించిన తీర్మానంలో 1969-70 ఆర్థిక సంవత్సరపు కేంద్ర బడ్జెట్టులో పంచదార, కిరసనాయిలు, సబ్బులు మొదలైన నిత్యజీవితావసరవస్తువులపైన, ఎరువులపైనా దాదాపు 113 కోట్ల రూపాయలు ఎరోజిపన్నులను విధించడం, మధ్యతరగతి, పేదవర్గాల ప్రజలపై భారాన్ని విధిస్తున్నదని, ఇది వారి జీవనస్థాయినీ, నిజజీతాన్ని తగ్గించుతున్నందుకు నిరసన తెలిపారు.

ఈ విషయాలను ప్రజానీకానికి వివరించేందుకు, బడ్జెట్‌పై నిరసన వ్యక్తం చేసేందుకు ఒక కరపత్రాన్ని విడుదల జేయడం, ఊరేగింపు, బహిరంగ సభను సాధ్యమైనంత త్వరలో జరపాలని నిర్ణయించడం జరిగింది. (వి. వి.)

తాడేపల్లిలో విద్యుత్ దీపాలు

తాడేపల్లి, మార్చి 20

గుంటూరుజిల్లా, తాడేపల్లి గ్రామ పంచాయితీ 9 వ వార్డు పోలకంపాడులో విద్యుద్దీపాలకు ఈనెల 10 వ తేదీన జిల్లా కలెక్టరు ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రారంభోత్సవ సభకు పుర ప్రముఖులు, అధికారులు హాజరయ్యారు.

వేర్పాటు ధోరణులను ఖండించాలి

నెల్లూరు పట్టణ కమ్యూనిస్టు 6 వ మహాసభ తీర్మానం

నెల్లూరు, మార్చి 20

విశాలాంధ్రలో నేడు ఏర్పడుతున్న వేర్పాటు ధోరణులను ఖండించాలనీ, అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజాస్వామికవాదులకు విజ్ఞప్తిచేస్తూ నెల్లూరుపట్టణ కమ్యూనిస్టుపార్టీ 6 వ మహాసభ తీర్మానం చేసింది.

ఈమహాసభ ఈనెల 9వతేదీన జరిగింది. అధ్యక్షవర్గంగా శ్రీయుతులు సుక్కంటి. సి. వి. సుబ్బరామయ్య, బి. వి. చలం ఎన్నుకోబడ్డారు.

కార్యదర్శి శ్రీ జి. నేకురామరెడ్డి ప్రవేశపెట్టిన నివేదికపై జరిగినచర్చలో శ్రీయుతులు బి. వి. చలం, ఎస్. వి. శర్మ, బి. ముక్కంటి ఎం, రామచంద్రయ్య. కె. రామచంద్రన్. వి, నాగేశ్వరరావు, ఎన్, వెంకటయ్య, ఎ. ఈశ్వరరెడ్డి, శ్రీయుతులు పి. సూర్యాంధ్ర జి. శకుంతలమ్మ, పాల్గొన్నారు.

చర్చల అనంతరం కొన్ని సవరణలతో కార్యదర్శి నివేదికను ఆమోదించారు.

తర్వాతజిల్లా కమ్యూనిస్టుసమితికార్యదర్శి శ్రీ పి రామకోటయ్య, తెలంగాణాపరిణామాలు, మధ్యంతర ఎన్నికలు. పార్టీ నిర్మాణం తదితర విషయాలపై మాట్లాడారు.

పట్టణ కమ్యూనిస్టు సమితికి 23 మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

తెలంగాణా ప్రాంతాని కిచ్చిన హామీలను వెంటనే అమలుపర్చాలనీ. ఇటీవల జరిగిన ఘటనలపై న్యాయవిచారణ జరపాలనే, తీర్మానంలో ఈ మహాసభ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

జూదగృహాలపై పోలీసుల దాడి

భీమవరం, మార్చి 20

భీమవరం పట్టణంలో జూదగృహాలపై భీమవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్, నర్సాపురం డి. ఎస్. పి. ల నాయకత్వాన యిటీవల జరిగినదాడిలో 18 మందిని అరెస్టుచేసి, రు 60 స్వాధీనం చేసుకున్నారు.

భీమవరం తాలూకా ఆకివీడులోని గ్రామంపై భీమవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దాడిచేసి 22 మందిని అరెస్టుచేసి, రు 740 స్వాధీనం చేసుకున్నారు.

భీమవరం మేజిస్ట్రేటుకోర్టులో ఒక్కొక్కరికి రు. 25 లు, జూదగృహ యజమానికి రు. 75 జరిమానా విధించారు.

భీమవరంలో ఈ నెల 9 న కడలి విశ్వనాథం అనే వ్యక్తిని అనుమానంపై పోలీసులు అరెస్టుచేసి, అతనివద్ద వున్న రు. 510 డబ్బు బట్టలు స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు. (వి. వి.)

స్కాలర్‌షిప్ అడిగిన విద్యార్థులపై దౌర్జన్యం

నర్సరావుపేట మార్చి 20

నరసరావుపేట లూథరన్ హైస్కూలు విద్యార్థులు, హెడ్‌మాస్టరు టి. పి. దానియేలును తమకు న్యాయంగా రావలసిన స్కాలర్‌షిప్‌ను ఇవ్వమనగా 3 మాసముల నుండి వాయిదా చేయుచున్నారనీ. ఈ నెల 13 న గవర్నమెంటువారివద్దనుండి వచ్చిన డబ్బును ఇవ్వమని గట్టిగా అడుగగా హెడ్‌మాస్టరు, పి. ఇ. టి. ఎడ్వరు మరి నలుగురు కిరాయి మనుషులతో విద్యార్థులను కొట్టినట్లు తెలియవచ్చింది.

జె. వెంకయ్య, జి. వెంకటేశ్వర్లు, మొదలగు విద్యార్థులను కొట్టి అందరకు టి. సి, ఇచ్చెదమనీ. కాంతర్టు సర్టిఫికెట్లలో చెడు ప్రవర్తన గలవారుగా వ్రాసెదమనీ బెదరించారు. ఈ విషయమై పోలీసులకు విద్యార్థులు రిపోర్టు చేశారు.

ఈ స్కూలునందు ప్రతి సంవత్సరము గవర్నమెంటువారు యిచ్చు గోధుమలను టి. వి. దానియేలు విద్యార్థులకు పెట్టకుండా బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నట్లు తెలుస్తున్నది.

గత సంవత్సరం డిప్యూటీ తహసీలుదార్ రామయ్య, ఆర్. డి. ఒ. సాలమన్‌లు పట్టుకొని కూడా వారిపై కేసులు పెట్టలేదనీ హాస్టల్‌లో ఈ హెడ్ మాస్టరు ఉదయం ఏమీ పెట్టుటలేదనీ, మధ్యాహ్నం, సాయంత్రము అన్నము పెట్టుచున్నాడని తెలుస్తున్నది.

ఈవిషయమై హెడ్మాష్టారు శ్రీ టి. వి. దానియేల్ వర్యులపై వెంటనే విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయము చేకూర్చ వలసినదిగా పట్టణ ప్రజలు సోదర విద్యార్థులు అంతా నానుభూతితో సహకరింపవలసినదిగా ఈ విద్యార్థులు విజ్ఞప్తి చేయుచున్నారు.

కనిగిరి సమితి ప్రాథమిక ఉపాధ్యాయ ఫెడరేషన్ ముఖ్యుల సమావేశం

కనిగిరి, మార్చి 20

కనిగిరి పంచాయితీ సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ముఖ్యులసమావేశం శ్రీ మూరెళ్ళ శంకరయ్య అధ్యక్షతన ఈనెల 9 వ తేదీన జరిగింది.

ప్రదేశ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వై. పురుషోత్తం హాజరయి, ఫెడరేషన్ ఆవశ్యకతను గురించి వివరించారు.

తర్వాత కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

'ఉపాధ్యాయ వాణి' పందాలు ఇప్పటికి 60 చేర్పించారని. యింకా 40 పత్రికలను చేర్పించాలని నిర్ణయం తీసుకున్నారు.

బూర్గుంపాడు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ మందలపు వెంకటేశ్వరరావు.

ఖర్గపూర్‌లో నాటకపోటీలు

ఖర్గపూర్, మార్చి 20

స్థానికంగా కొందరు కళాకారులు కలసి నెలకొల్పిన 'నటనాలయ' ఆధ్వర్యాన అనంతరద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా జూన్ నెలలో నాటక పోటీలు నిర్వహించనున్నారు. పూర్తి వివరాలకు, దరఖాస్తుఫారాలకు

పేద రైతులను దెబ్బతీసే ఎరువులపై పన్ను

కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ అసమ్మతి

హైదరాబాద్, మార్చి 18

ఎరువులపై పన్ను పేద రైతాంగాన్ని దెబ్బతీస్తుందని, ఇది ప్రమాదకరమైన ప్రయత్నమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో అన్నారు.

ఎరువులపై పన్ను వేయటంపై రాష్ట్ర ప్రభుత్వం తన తీవ్ర అసమ్మతిని కేంద్రానికి తెలియ చేసిందని అన్నారు.

1961 అప్రోప్రియేషన్ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, యిటీవల ఉత్పత్తి అయిన ఎరువులపై పన్నును విధిస్తూ చేసిన ప్రతిపాదనవలన ఎరువుల వాడకం తగ్గుతుందని దాని వలన వ్యవసాయ ఉత్పత్తి అభివృద్ధి కుంటుపడుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

తరువాత అప్రోప్రియేషన్ బిల్లును సభ ఆమోదించింది. పూర్తి బడ్జెటు సమావేశం ఆగస్టులో జరుగుతుందని శ్రీ రెడ్డి తెలియచేశారు.

వెనుకబడిన తరగతుల కమీషన్ తన నివేదికను జూలై ఆఖరుకు సమర్పించవచ్చునని, ఈ విషయంలో ప్రభుత్వం సరియైన చర్య తీసుకుంటుందని హామీ నిచ్చారు.

ప్రాంతీయ కమిటీ దృక్పథం తెలుసుకున్న తరువాత ప్రత్యేక అక్కౌంటెంట్ జనరల్ కుమార్ లలిత్ నివేదికపై నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.

భారత్ - జర్మనీ వాణిజ్య సంబంధాలపై చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 18

భారత్ - పశ్చిమ జర్మనీ సంబంధాలపై నేడిక్కడ సంప్రదింపులు ప్రారంభమయాయి.

రెండు దేశాల పరస్పరపు వాణిజ్య అసమానతపై ప్రధానంగా ఈ రోజు చర్చలు జరిగాయి. అధికార అంచనాల ప్రకారం రెండుదేశాలమధ్య వాణిజ్యంలో దాదాపు రు. 100కోట్లనుండి రు 120కోట్లవరకు తేడా వున్నది

భారతీయ ఎగుమతులు రు. 40 కోట్లు వుండగా జర్మనీ ఎగుమతులు రు. 140 కోట్ల మధ్య వున్నాయి.

రెండుదేశాల వాణిజ్యంలో యింతఎక్కువగా వున్న అసమానతను తగ్గించే విషయమై సంప్రదింపులు జరిగాయి.

కాల్పుల్లో ఉగ్రవాద నాయకుడు రెడ్డి అప్పలస్వామి మృతి

హైదరాబాద్, మార్చి 18

ఉగ్రవాద నాయకుడు రెడ్డి అప్పలస్వామి నిన్న శ్రీకాకుళం జిల్లా కర్వాలాక్ పేట వద్ద జరిగిన పోలీసు కాల్పుల్లో మరణించారని యిక్కడకు చేరిన అధికార పూర్వక సమాచారం ద్వారా తెలిసింది.

ఉగ్రవాదులకు పోలీసులకు మధ్య జరిగిన సంఘర్షణలో నలుగురిని అరెస్టు చేసినట్లు తెలిసాయి.

పై 5 గురిని అరెస్టు చేయడానికి పోలీసులు వెళ్ళగా వారిలో ఒకరు కాల్పులు చేశారనీ యితరులు బళ్ళాలు, కత్తులతో దాడిచేసారనీ నర్సిల్ ఇన్‌స్పెక్టర్‌ను, కానిస్టేబుల్‌ను గాయపరిచారని తెలిపారు.

భీకర శతఘ్ని సమరం

ఇజ్రాయిల్ - ఈజిప్టుల మధ్య

టెల్‌అవీవ్, మార్చి 18

సూయజ్ కాలువ పొడవునా ఇజ్రాయిల్-ఈజిప్టు సైన్యాలమధ్య నేడు భీకరమైన శతఘ్ని సమరం జరిగింది.

ఈ విషయాన్ని సైనికాధికారులు ప్రకటించారు. పోరాటంలో టాంకులు ఉపయోగించారు.

తయఫిక్ రేవు, సూయజ్‌ల వద్ద ఇజ్రాయిల్ కాల్పులు జరిపింది.

పోరాటం 40 నిమిషాలపాటు జరిగింది. ఈజిప్టువైపు నష్టాలు యేమీలేవని టెల్‌అవీవ్‌లో సైనికవర్గాల మంత్రి ప్రకటించారు.

సముద్ర గర్భాలలో అణ్వాయుధ సైనిక స్థావరాల రద్దుకు

సోవియట్ ముసాయిదా

జెనీవా, మార్చి 18

సముద్ర గర్భం, సముద్రంలోని యితర భాగాలపై, అణ్వాయుధ అణ్వాయుధేతర సైనిక స్థావరాలన్నింటినీ రద్దుచేయాలన్న ముసాయిదా తీర్మానాన్ని సోవియట్ యూనియన్ 17 దేశాల నిరాయుధీకరణ మహాసభ ముందు నేడు వుంచింది.

అరుద్ర, కుందుర్తి కవితాగోష్ఠి

విజయవాడ, మార్చి 18

విశాలాంధ్ర ప్రచురణాలయంలో నేటి సాయంత్రం జరిగిన గోష్ఠిలో శ్రీయుతులు, ఆరుద్ర, కుందుర్తి ఆంజనేయులు తాము రచించిన కవిత్వాన్ని గానం చేశారు. శ్రీతమ్మల వెంకట్రామయ్య కవులను పరిచయం చేశారు. పట్టణంలోని రచయితలు, కవులు, సాహితీ అభిమానులు పలువురు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సభాహక్కుల తీర్మానంపై స్పీకర్ రూలింగ్

హైదరాబాద్, మార్చి 18

డిప్యూటీ స్పీకర్ శాసనసభా సమావేశాన్ని ఏర్పాటు చేయటం సాంప్రదాయ విరుద్ధమని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన సభాహక్కుల తీర్మానాన్ని త్రోసిపుచ్చుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు రూలింగ్ యిచ్చారు.

డిప్యూటీ స్పీకర్, స్పీకర్ యొక్క అధికారాలు పొందుపరుచుటవలన డిప్యూటీ స్పీకర్ అనుమతితో ప్రభుత్వ కార్యదర్శి శాసనసభ సమావేశ తేదీలను నిర్ణయిస్తూ నోటీసులను పంపటం రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

డిప్యూటీ స్పీకర్ ఎటువంటి పరిస్థితులలో యిందుకు అనుమతించారో శ్రీ సుబ్బారెడ్డి వివరిస్తూ తాను తీవ్ర అస్వస్థతతో వుండగా, తన అనుమతి పొందేందుకువచ్చిన కార్యదర్శి, డాక్టర్ సలహా మేరకు ఆ విధంగా చేయవలసి పోయారని అన్నారు.

శాసన సభ (280) నిబంధన ప్రకారం తన అధికారాలు పొందకుండా డిప్యూటీ స్పీకర్, స్పీకర్ కార్యకలాపాలను కొనసాగించరాదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. అయితే డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ కార్యదర్శుల వర్యలవలన ఎటువంటి తప్పు జరిగినందువలన ఈ సమస్య సభా హక్కుల క్రిందికి రాదని స్పీకర్ రూలింగ్ యిచ్చారు.

పారిశ్రామికులకు సాధిక్ ఆహ్వానం

జమ్మూ, మార్చి 19

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించటానికి వెనుకాడి వద్దని భారతీయపారిశ్రామిక వేత్తలను జమ్మూ - కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్. సాధిక్ కోరారు.

పెట్టుబడులు, లాభాలు, భద్రత గురించి పారిశ్రామికవేత్తలు ఎట్లాంటి అపోహలు లేకుండా ఉండాలని, ఆయన భరోసాగా ఉండేటట్లు ప్రభుత్వం తరపున తాను హామీ ఇస్తున్నానని సిరమిక్ అండ్ శానిటరీ ఫిట్టింగ్స్ కర్మాగారానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సాధిక్ తెలియజేశారు.

జమ్మూ - కాశ్మీర్ ప్రతిష్ఠపై కొంతమంది పెట్టుబడిదారులలో ఇంకా అపోహ ఉందని, అందుకు తాను విచారిస్తున్నానన్నారు. జమ్మూ భారతదేశంలో విడదీయరానటువంటి భాగం అని శ్రీ సాధిక్ అన్నారు.

రాష్ట్రాభివృద్ధి దేశాభివృద్ధితో ముడిపడి ఉందని, ప్రకటనలు, తీర్మానాల వల్లగాక రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకై పెట్టుబడిదారులు ముందంజ వేయాలని శ్రీ సాధిక్ కోరారు.

కుల, మతతత్వాలు రెచ్చగొట్టి కార్మికులను చీలదీసే యత్నం

బాలాజీదాసువర్గం వైఖరిపై వర్కర్స్‌యూనియన్ కేంద్ర కార్యవర్గం ఖండన

గుంటూరు, మార్చి 20

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. సి. కంపెనీ వర్కర్సు యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం ఈనెల 9 న గుంటూరులో యూనియన్ ఆధ్యక్షులు శ్రీ జోక్యభట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది

రాష్ట్రంలోని తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖ, కృష్ణా, గుంటూరుజిల్లాలలోని అన్ని బ్రాంచీలనుండి కార్యవర్గ సభ్యులు హాజరై కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో బ్రాంచి యూనియనులు చేస్తున్న కృషిని వివరించారు.

"ఫెడరేషన్" పేరుతో శ్రీ బాలాజీ దాసు వర్గం కార్మికులను చీల్చేందుకు "కులతత్వం మత తత్వం" రెచ్చగొడుతున్న వైఖరిని, బూతులతో కరపత్రాలు ప్రకటించడాన్ని పలువురు సభ్యులు నిశితంగా విమర్శిస్తూ మాట్లాడారు. భద్రాచలం బ్రాంచి వర్కర్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం ఖండన

ప్రణాళికపై మంత్రివర్గం ఉపసంఘం చర్చ

న్యూఢిల్లీ, మార్చి 19

ప్రధాని ఇందిరా గాంధీ నియమించిన మంత్రివర్గ ప్రత్యేక ఉపసంఘం నాల్గవ ప్రణాళిక ముసాయిదాను సమగ్రంగా పరిశీలించింది.

ఈ ఉపసంఘం సమావేశానికి, మంత్రివర్గ దేశీయాంగ వ్యవహారాల కమిటీ సభ్యులలోపాటు విదేశాంగ మంత్రి శ్రీ దినేష్ సింగ్, పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి డాక్టర్ త్రిగుణసేన్, విద్యా మంత్రి

వంశధార ఆనకట్టు నిర్మాణావశ్యకత

శ్రీకాకుళం జిల్లారైతుసంఘం కార్యకర్తల సమావేశం డిమాండ్

శ్రీకాకుళం, మార్చి 20

నాగావళినదిపైన, వంశధారనదిపైన గతంలో పరిశోధనలు జరిపినచోట, సత్వరమే ఆనకట్ట నిర్మాణానికి పూనుకోవాలని కోరుతూ శ్రీకాకుళంజిల్లా రైతుల సంఘ కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

శ్రీకాకుళంజిల్లా రైతుసంఘ కార్యకర్తల సమావేశం ఇటీవల శ్రీ కూన సత్యనారాయణ అధ్యక్షతన శ్రీకాకుళంలో జరిగింది.

శ్రీ యం. అప్పారావుయనునేతృత్వంలో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రిపోర్టు యిచ్చారు.

ఆ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు ఫీల్డ్ వర్కర్ల నెలలో జిల్లారైతు మహాసభ జరపాలని నిర్ణయించుకున్నారు.

చిన్న చిన్న వాగులపై అనకట్టల నిర్మాణానికి మైనర్ ఇరిగేషన్ పథకాలు చేపట్టాలని ఎదురుచూడడం, వ్యవసాయ ఉత్పత్తులను విరివిగా విస్తారిస్తాలని తదితర సమస్యలపై ప్రభుత్వానికి కోరుతూ తీర్మానాలు చేశారు. 18 మందితో శ్రీ కూన సత్యం కన్వీనర్‌గా ఒక కార్యావరణ కమిటీని ఎన్నుకున్నారు.

పూర్తి 24 వరకూ ఉస్మానియా కళాశాలల మూత

హైదరాబాద్, మార్చి 20

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్సు మొన్న సమావేశమై కళాశాలల మూతను మార్చి 24 వ తేదీ వరకు పొడిగించడానికి నిర్ణయించుకున్నారు.

రవాణా ఇబ్బందులవలన, పరిస్థితులు సక్రమంగాలేనందున ఈ నిర్ణయం తీసుకున్నారని విశ్వవిద్యాలయ ప్రతినిధి ఒకరు తెలిపారు.

మార్చి 15 వ తేదీ నుంచి విశ్వవిద్యాలయ ఆవరణకు సిటీ బస్సుల రాకపోకలను ఆర్. టి. సి. వారు నిలిపివేశారు.

సహకార సంఘం సారా దొంగరవాణా

హైదరాబాద్, మార్చి 18

విశాఖపట్నం జిల్లాకు చెందిన తుమ్మపాల లోని 'అనకాపల్లి వ్యవసాయ పారిశ్రామిక సహకార సంఘం' తయారుచేసిన బట్టి చెయ్యబడిన సారా అక్రమ అమ్మకంలో శ్రీ వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి సంబంధమున్న సంగతి విశదమైనదని శ్రీ కె.గోవిందరావు (కమ్యూ) ప్రశ్నకు సమాధానంగా ఎక్సైజు మద్యనిషేధశాఖ మంత్రి శ్రీ వేనిగళ్ళ సత్యనారాయణరావు చెప్పారు. కమ్యూనిస్టు శాసనసభ్యులు 5 లేక 6 సార్లు ఈవిషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. అనేకసార్లు యీ విషయాన్ని సభలో అడగడం జరిగిందని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి చెప్పారు. అవినీతి నిరోధకశాఖ 5 సంవత్సరాల పరిశోధన తరువాత, యీ సమస్యను ప్రభుత్వం చేపట్టిందని, శ్రీ వెంకటేశ్వరరావు సహకార సంఘంలో ఉద్యోగి యనీ అవినీతి నిరోధకశాఖ బ్యూరో తన నివేదికలో తెల్పిందని మంత్రి చెప్పారు. అయితే, ప్రభుత్వం యిప్పుడు అతనిపై చర్యలుతీసుకోవాలనుకున్నదని మంత్రి

ఢిల్లీ - బాన్ చర్చలు కొనసాగింపు

న్యూఢిల్లీ, మార్చి 19

భారత్-పశ్చిమ జర్మనీ దేశాల మధ్య సంప్రదింపులు రెండు రోజులనుంచి సాగుతున్నాయి. అంతర్జాతీయ పరిస్థితిపై ఈ రెండు దేశాల ప్రతినిధులు ఒకరి అభిప్రాయాలను మరియొకరు తెలియచేసుకున్నారు.

గోసాల గ్రామ పంచాయితీ

వేలం ప్రకటన

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా గోసాల గ్రామ పంచాయితీ యేరియాలోని పంచాయితీచే నడుపబడుచున్న పంచాయితీ వసతుల వారపు సంత 1969-70 సంవత్సరం శాలూకు వసాయమును 31—3—69 వ తేది సోమవారము మధ్యాహ్నం 2 గంటలకు పంచాయితీ ఆఫీసు వద్ద బహిరంగ వేలము చేయబడును. సదరు పాట పాడదలచినవారు రు. 100 లు రావతు చెల్లించి పాట పాడవలెను. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలెను.

ఇట్లు

యలమంచిలి వెంకటేశ్వరరావు

సర్పంచ్

పంచాయితీ ఆఫీసు, గోసాల.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా కొల్లూరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే సదరు పంచాయితీ కార్యాలయమందు 28—3—69 సాయంత్రము 3 గంటలకు యీ దిగువ చూపబడిన పనులయిందు మరియు పనులకు టెండర్లు స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము 4 గంటలకు సదరు టెండర్లు పరిశీలింపబడును. దరావతు లేని టెండర్లు చెల్లవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	టెండరు వివరము	దరావతు
1.	పంచాయితీ ఏరియాలో రోడ్లపనులు చేయుట ఎస్టిమేట్ల కిమ్మత్తు రు 40,000/-	5%
2.	పంచాయితీ ఏరియాలో కూరగాయల మార్కెట్టు రుసుములు వసూలుచేసుకొను హక్కు 1969-70 సంవత్సరము	రు. 250.00
3.	1969-70 సంవత్సరంనకు జంతు వధశాల రుసుములు వసూలుచేసుకొను హక్కు	30.00
4.	1969-70 సంవత్సరంనకు స్టేషనరీ సామానులు	[illegible]

ఎక్కువ జూనియర్ కాలేజీల్లో బోధనా భాషగా తెలుగు

శాసనసభలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 18

1969 జూన్ నుండి ప్రభుత్వం ప్రారంభించనున్న జూనియర్ కాలేజీలలో ఎక్కువ భాగం తెలుగు బోధనభాషా కాలేజీలు వుంటాయని రాష్ట్రశాసన సభలో విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండిపెండెంట్), శ్రీ కమరుద్దీన్ అహ్మద్ (కాం) ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ బోధనాభాషగా ఇంగ్లీషు వుండే కాలేజీలు చాలా తక్కువగా వుంటాయని అన్నారు. అయితే ప్రైవేట్ సంస్థలు బోధనా భాషగా ఏ భాషనైనా ప్రవేశపెట్టవచ్చునని శ్రీ నరసింహారావు అన్నారు.

కాలేజీలుగా కొన్ని విద్యాసంస్థలను మార్చే విషయమై నిర్దేశకను సమర్పించేందుకు

బెంగాల్‌కు హెచ్చు-

చైనా విధానాలకు వ్యతిరేకంగా

సోవియట్-భారత్ బర్మాల సంఘటన

సోవియట్ శాంతి ఉద్యమనాయకుని సూచన

అహ్మదాబాద్, మార్చి 20

చైనా ప్రభుత్వదుస్సాహసిక విధానాలకు వ్యతిరేకంగా, సోవియట్ యూనియన్, భారత్, బర్మా దేశాలలోని శాంతి కాముక ప్రజాస్వామిక ఐక్యసంఘటనను నిర్మించాలని, సోవియట్ శాంతి కమిటీ అధ్యక్షవర్గ సభ్యులు పి. రెస్టోవ్ మొన్న యిక్కడ సూచించారు.

ఇటీవల చైనా - సోవియట్ సరిహద్దు ఘర్షణల గురించి ఎత్తి వేలెకనులు అడిగిన ప్రశ్నలకు అయన జవాబు చెబుతూ, చైనా విధానాలకు వ్యతిరేకంగా ఎవ్వరైతే ఐక్య సంఘటన నిర్మాణానికి సోవియట్ శాంతి ఉద్యమం తోడ్పడుతుందని అన్నారు.

సరిహద్దుల్లో ఉద్రిక్తతలను రెచ్చగొట్టడం చైనాప్రభుత్వ విధానంగా వుందని అయన చెప్పారు.

తమ ప్రభుత్వం అవలంబించుతున్న దుస్సాహసిక విధానాలను చైనా ప్రజలు తిరస్కరించుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

చైనా ప్రభుత్వానికి స్వదేశంలో ప్రతిఘటన వుందని తెలిపారు.

అఖిలభారత శాంతి మహాభారో పాల్గొనటానికి వచ్చిన సోవియట్ ప్రతినిధివర్గంలో రెస్టోవ్ సభ్యులు.

భారత్‌పై చైనా దాడికి సోవియట్ చరిత్రకారుని విమర్శ

మాస్కో, మార్చి 11

6 ఏండ్ల క్రితం 1962 లో భారత్‌తో సరిహద్దు తగాదాను సృష్టించి, ఆ దేశ సరిహద్దులపై సాయుధదాడికి పూనుకోవటం ద్వారా, ఆసియాలో పెద్ద దేశంతో చైనా సంబంధాలను చెడగొట్టుకున్నదని ప్రముఖ సోవియట్ చరిత్రకారుడు ఎ. స్టెపోవ్ సోవియట్ యువజన పత్రిక కాన్సొమోల్ ప్రావ్దాలో వ్యాసం వ్రాస్తూ పేర్కొన్నారు.

ఆ దాడితో ఉభయ పక్షాలకు చాలా ప్రాణనష్టం జరిగిందని అన్నారు.

చైనాలో సరిహద్దు తగాదాలు సృష్టించుతున్నది చైనాయే అని వ్రాసిన ఈ వ్యాసానికి ప్రత్యేక ప్రాముఖ్యత గలదని పరిశీలకులు భావిస్తున్నారు.

"భారత సరిహద్దులపై చైనా జరిపిన దాడిని" ఇంతవరకు సోవియట్ వ్యాఖ్యాతలు వ్యాసరచయితలు, పత్రికలు "భారత-చైనా సరిహద్దు ఘర్షణ" అని వ్రాస్తూ వచ్చాయి.

యుక్రెయినీ ప్రాంతంలో మావో మతం సాగిస్తున్న బందిపోటుదాడులు యాదృచ్ఛికమైనవి కావనీ ఈ వ్యాసం పేర్కొన్నది.

సరిహద్దు దేశాలన్నింటితో ఏకో ఒక సాకుతో తగాదా సృష్టించుచుని, స్నేహ సంబంధాలను చెడగొట్టుకోవడం, పొరుగు దేశాలలో చైనావల్ల అసమ్మతం, అనుమానాలు కల్గించటం మావోయిజం దోరణి అని అయన అన్నారు.

భారత్, సోవియట్ భూభాగాలేగాక, వియత్నాం, కాంబోడియా, లావోస్, బర్మా థాయిలాండ్, నేపాల్, సిక్కిం, భూటాన్, మంగోలియా దేశాలకు చెందిన విస్తృత భూభాగాలు తమవిగా చైన పేర్కొనటం యాదృచ్ఛికం కాదని, వీటి వెనుక ఒక ఉద్దేశం వుందని వ్రాశారు.

వరాయిదేశాల భూభాగాలు తమవని పేర్కొనే చైనా పాలకులు, మకావో, హాంకాంగ్‌ల విముక్తికి ఏమాత్రం శ్రద్ధ చూపకపోవటం గమనించదగ్గ విషయమని అన్నారు.

ఢిల్లీకి సోవియట్, చైనా ఘర్షణల సమాచారం

సోవియట్-చైనా ఘర్షణల సమాచారాన్ని ఢిల్లీ ఎటుత్వానికి మాస్కో ఎప్పటికప్పుడు అందజేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘర్షణ విషయంలో భారత ప్రభుత్వం తన వైఖరిని బహిరంగపర్చటంవల్ల అది ఉద్రిక్తతకే దారితీస్తుంది కాని, శాంతికి దోహదం చేయదని భావించడంవల్ల బహిరంగ ప్రకటన ఏదీ వెలువడలేదు.

సోవియట్ మంత్రి పుర్త్సేవా ప్రకటన

సోవియట్‌తో శాంతి కావాలో? లేక ప్రస్తుత సరిహద్దు ఘర్షణల తీవ్రతరం చేసుకోవాలో? నిర్ణయించుకోవలసింది చైనా పాలకులేనని సోవియట్ సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి మాడమ్ వై. పుర్త్సేవా అన్నారు.

చైనావారు ఏమిటో ఆలోచించాలి? తానేమీ చెప్పజాలనని అన్నారు.

చైనా - సోవియట్ ఘర్షణలవల్ల యియ్యాంతు. జరుగుదేశాలకు సోవియట్ యిచ్చే సాయం తగ్గదని అన్నారు.

ఇందిరాగాంధీతో చంద్రశేఖర్ భేటీ

న్యూఢిల్లీ, మార్చి 19

రాజ్యసభలో మూరార్జీపై ఆరోపణలు చేసిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుని కొంతసేపు మాట్లాడారు.

రాజ్యసభలో తాను ప్రకటన చేయటానికి ముందు ఆ విషయాన్ని పార్టీ కార్యవర్గానికి తెలపలేదని కొందరుచేసిన విమర్శ అర్థం లేనిదని. బిర్లా సంస్థలపై జరిగిన చర్చకు జవాబుచెపుతూ మురార్జీ తనపై చేసిన కొన్ని వ్యాఖ్యలను పార్లమెంటరీ వార్షిక రిపోర్టు దృష్టికి తెచ్చానని, చంద్రశేఖర్ ప్రధానికి తెలియచ్చారు.

ఇలా పుకారుగా చంద్రశేఖర్ విషయంలో జనరల్‌బాడీ అధికారాలను కార్యవర్గం చేజారి వ్యవహరించడంవల్ల విరసన వ్యక్తంచేస్తూ 20 మంది పార్లమెంటు సభ్యులు ప్రధానికి ఒక మెమోరాండం అందజేశారు. చంద్రశేఖర్ విషయంలో జనరల్‌బాడీ జరపకుండా బాహ్యంచేయడంవల్ల గందరగోళం ఏర్పడగలదని అన్నారు.

ఈ విజ్ఞప్తిపై సంతకాలు పెట్టినవారిలో శ్రీయుతులు శశిభూషణ్, వి యస్, తివారీ, కె ఆర్. గణేష్ ప్రభృతు లున్నారు.

ప్రధానితో హిందీ ప్రచారసభ బాధ్యుల చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 19

దక్షిణభారత హిందీ ప్రచార సమితి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు శ్రీ ఎస్. ఆర్. సారంగపాణులు నేడు ప్రధానమంత్రిని కలుసుకున్నారు.

సమితి ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వారు ప్రధానమంత్రి దృష్టికి తెచ్చినట్లు తెలుస్తోంది. ప్రధానమంత్రి మద్రాసు వచ్చినప్పుడు ఒకసారి సమితి హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించవలసి అహ్వానించారు ఈ సమితి సభ గోల్డెన్ జూబిలీ జరుపుకొంటున్నది.

తెలంగాణాలో

రెండు ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలు

జూన్‌లో ప్రారంభించుతామని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాదు మార్చి 19

తెలంగాణా ప్రాంతంలో ఉపాధ్యాయుల కొరత అధిగమించడానికి మే, జూన్ మాసాలలో ఉపాధ్యాయుల శిక్షణా కళాశాలలనుమరో రెండింటిని ప్రారంభించనున్నామని నిన్న సాయంత్రం శాసనమండలి సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

అప్రాప్రియేషన్ బిల్లులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ అయన పై విధంగా అన్నారు.

మాదర్లతో హైదరాబాదును కలిపే రైల్వే లైను నిర్మాణంపై రైల్వే బోర్డు సర్వే జరుపుతున్నది. ఈ లైను నల్లగొండ మీదుగా వెడుతుందని అయన చెప్పారు.

అంతకు ముందు ఈ బిల్లులపై చర్చను శ్రీ యస్. టి వి వి. కూర్మాచార్యులు ప్రారంభిస్తూ తెలంగాణా ఆందోళన, రాష్ట్రంలో శాంతి, భద్రతలవల్ల ఎటుత్వం తీసుకోనున్న చర్యను ముఖ్యమంత్రి సూచించకపోవడం విచారకరమని అన్నారు.

కృష్ణా జిల్లాలో శ్రీ దాసరి పర్యటన

విజయవాడ మార్చి 20

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు ఈదిగువ తేదీలలో కృష్ణాజిల్లాలో పర్యటిస్తారు.

మార్చి 24 దివితాలూకా వక్కలగడ్డతాళ మహాసభ, రాత్రికి బహిరంగసభ.

మార్చి 25, 26 గన్నవరం తాలూకా.

మార్చి 27. నూజివీడు తాలూకా దిగవల్లి గ్రామశాఖ మహాసభ.

మార్చి 28. తిరువూరు తాలూకా తన్నిండ బహిరంగసభ.

మార్చి 29. నూజివీడు తాలూకా దిగవల్లి మృతవీరుల స్మారకసభ

మార్చి 30. నూజివీడు తాలూకా చింతలపల్లి గ్రామశాఖ మహాసభ.

ఏప్రిల్ 1. నందిగామ తాలూకా పెనుగంచి ప్రోలు గ్రామశాఖమహాసభ. రాత్రికి బహిరంగసభ.

ఏప్రిల్ 2. నందిగామ తాలూకా గుమ్మడిదుర్రు బహిరంగసభ.

మద్యపాన నిషేధం రద్దుచేస్తే ఆదాయం పెరుగుదల

ఊటుకూరు బహిరంగసభలో శ్రీ దాసరి వివరణ

తిరువూరు, మార్చి 19

"ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధచట్టాన్ని రద్దుచేస్తే కనీసం 25 కోట్లు రెవిన్యూ పెరుగుతుంది. కేంద్రమండి అభివృద్ధి ప్రణాళికాదిని దరిలో ఎక్కువ పొందటానికి వీలవుతుంది. తెలంగాణా మిగులు నిధులు మొత్తాన్ని ఆ ప్రాంత అభివృద్ధికి ఇవ్వవలసి వస్తుంది. అంతేగాక ప్రభుత్వం పెనుకబడిన రాయలసీమ, శ్రీకాకుళం, విశాఖ ప్రాంతాల సత్వరాభివృద్ధికి సమగ్ర పథకాన్ని రూపొందించాలి" అని మార్చి 19వ తేదీ రాత్రి తిరువూరు తాలూకా వూటుకూరులో జరిగిన బహిరంగసభలో కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు చెప్పారు.

ఊటుకూరు గ్రామ కమ్యూనిస్టు పార్టీ మూడవ మహాసభ సందర్భంలో యీ బహిరంగసభ జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

జిల్లా సమితి కార్యదర్శి శ్రీ దాసరి ప్రసంగిస్తూ విశాలాంధ్ర ఏర్పడి 12 సంవత్సరాలు గడచినా తీవ్రమవుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెసు ప్రభుత్వ వైఫల్యాన్ని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టిన కాంగ్రెసు నాయకుల దుష్ట వ్యూహాన్ని ఎండగట్టారు. విశాలాంధ్ర నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ పాత్రను వివరించారు. తెలంగాణా ప్రజలు కిచ్చిన హామీలను, రక్షణలను, త్వరగా, సమర్థవంతంగా అమలు జరుపుటద్వారా మాత్రమే విశాలాంధ్ర సమైక్యతను తన కాపాడుకోగలమన్నారు. మద్య నిషేధ చట్టాన్ని తక్షణం రద్దుచేయాలన్నారు.

18 వ తేదీ మధ్యాహ్నం ఊటుకూరు గ్రామశాఖ మహాసభ శ్రీ వీరభద్రరావుగారి అధ్యక్షతన జరిగింది. 40 మంది పార్టీ సభ్యులు. 30 మంది క్యాండిడేట్ సభ్యులతో పున్న ఊటుకూరు గ్రామశాఖ యిటీవల అనేక ప్రజాహిత కార్యకలాపాలను నిర్వహించింది. గ్రామ పంచాయతీ, సహకార పరపతి సంఘం కమ్యూనిస్టుపార్టీచే నిర్వహించబడుతున్నాయి. వ్యవసాయ కార్మిక రైతు, యువజన రంగాలలో గ్రామశాఖ చురుకుగా కదిలి పనిచేసింది.

శ్రీ దాసరి నాగభూషణరావు జిల్లా కమ్యూనిస్టు సమితి తరపున ఆదర్శవంతంగా పనిచేసిన గ్రామశాఖ సభ్యులను అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై రిపోర్టు నిచ్చారు. తాలూకా సమితి కార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావు, సహాయ కార్యదర్శి శ్రీ రామిశెట్టి కృష్ణయ్య, సర్పంచ్ శ్రీ రామిశెట్టి వేణుగోపాలరావులు ఉపన్యసించారు.

11 మందితో గూడిన గ్రామశాఖ కమిటీ ఎన్నుకోబడింది.

బిర్లా భవనంపై మంత్రివర్గ చర్చ

గాంధీ స్మారకభవనంగా మార్చే విషయమై

న్యూఢిల్లీ, మార్చి 19

గాంధీమహాత్ముని స్మారక మందిరంగా బిర్లాభవనాన్ని మార్చాలని చేయబడిన డిమాండ్ల దృష్ట్యా, ఆ భవన భవిష్యత్తును గురించి నేడిక్కడ మంత్రివర్గం అనధికారంగా చర్చలు జరిపింది.

పైడిమాండ్ విషయంలో, ఆ భవన యజమానులను అంగీకరించ చెయ్యడానికి గృహ నిర్మాణశాఖమంత్రి శ్రీ కె. కె. షా జరిపిన ప్రయత్నాలను గురించి తెలియజేసినట్లు తెలుస్తోంది

ఈ విషయంపై బిర్లాకు ఒకలేఖ వ్రాసినట్లు యిటీవల పార్లమెంటులో శ్రీ షా తెలిపారు. అప్పటినుంచీ తాను బిర్లాతో చర్చలు జరుపుతున్నట్లు అయన తెలిపారు.

అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో ఆ సమస్య పరిష్కారానికి అవకాశాలను పరిశీలించి చర్చలు జరిపేందుకు శ్రీ షా కు మంత్రివర్గం అధికారం యిచ్చినట్లు తెలుస్తూతోంది.

పార్లమెంటులోని వివిధ పార్టీల నాయకులతోను, భవనంయజమానులతోను శీఘ్ర సంప్రతింపులు జరిపి, ముందివర్గానికి తెలియపరుస్తారని భావింపబడుతుంది.

మహారాష్ట్రలో 26 వేల మోటారు వాహనాల సమ్మె

ఇంధనంపై మురార్జీ విధించిన కొత్తసుంకాలకు అసమ్మతి

బొంబాయి, మార్చి 20

మోటార్ వాహనాల తుప యోగించే ఇంధనంపై కేంద్ర ప్రభుత్వం విధించిన కొత్త పన్నులకు నిరసనగా మహారాష్ట్రలోని 26 వేల మోటార్ వాహనాలను యజమానులు నిలిపివేశారు.

పోలీసు అత్యాచారాలు, అక్రమాలు సుంకాలకు నిరసనగాకూడా ఈ సమ్మె జరిపినట్లు మోటారు వాహనాల యజమానులు ప్రకటించారు.

గత అర్ధరాత్రినుంచి మోటారు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

గుజరాత్, ఆంధ్ర, మధ్యప్రదేశ్, రాష్ట్రాల నుంచి మహారాష్ట్రకు వచ్చే బస్సులనుకూడా ఈ రోజు ఆపివేసినట్లు మహారాష్ట్ర మోటారు యజమానుల సంఘం ప్రకటించింది.

రోజు 2 వేల మోటారు వాహనాలు మహారాష్ట్ర - మిగిలిన సరిహద్దు రాష్ట్రాల మధ్య తిరుగుతూ వుంటాయి.

ఉజ్వలమైన భవిష్యత్తుకై విద్యార్థుల కర్తవ్యం

వత్సవాయి, మార్చి 20

నేటి విద్యావ్యవస్థలో మార్పులకు ఉజ్వలమైన భవిష్యత్తుకు విద్యార్థులంతా సంఘటిత పడి కార్యోన్ముఖులు కావాలని ఇటీవల జరిగిన వత్సవాయి, కన్నెవీడు విద్యార్థి సమావేశాలలో కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జి విజయకుమార్ విజ్ఞప్తి చేశారు.

వత్సవాయిలో విద్యార్థిఫెడరేషన్ సమావేశం ఈ నెల 14 వ తేదీన శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

విజయకుమార్ ప్రసంగించిన అనంతరం శ్రీ నరేంద్రకుమార్, శ్రీజయప్రకాశ్ లుమాట్లాడుతూ, జగ్గయ్యపేట విద్యార్థి ఫెడరేషన్ శ్రీ శ్రేష్ఠ. అయన మిత్రబృందం అనుసరిస్తున్న అనుచిత వైఖరిని ఖండించారు.

కన్నెవీడులో

కన్నెవీడు విద్యార్థి ఫెడరేషన్ సమావేశం స్థానిక హైస్కూలులో ఈనెల 12 వ తేదీన జరిగింది. ఈ సమావేశానికి శ్రీ కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో శ్రీ విజయకుమార్ మాటాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ విద్యార్థుల సమస్యలు పెరుగుతున్నాయనీ, ఫీజుల కొరత, ఫీజులు, డొనేషన్లు, అన్నింటికీ మించి నిరుద్యోగుల సంఖ్య, నిరాశలు పెరిగిపోయాయని అన్నారు.

అనంతరం శ్రీ నరేంద్రకుమార్ తదితరులు మాట్లాడారు.

భారత్ ప్రధానిచే మార్చి 27 న బర్మా పర్యటన

రంగూన్, మార్చి 20

మార్చి 27 న బర్మాలో పర్యటన జరపడానికి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యిక్కడకు రానున్నారు.

ఆమెకు తనస్వాగతం యివ్వడానికి యేర్పాట్లు జరుగుతున్నాయి.

మార్చి 28 న ఆమె సాంబోవేపీలోకి వెడతారు, అక్కడ విప్లవ సమితి అధ్యక్షులు నెవిన్‌తో చర్చలు జరుపుతారు.

ఉభయ దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సహకారంపైన, బర్మాలోని భారతీయుల సమస్యలపైన చర్చలు జరుగుతాయి.

తిరుగుబాటుదార్ల రాకపోకలను నిరోధించడానికి భారత - బర్మా సరిహద్దు సహకారాన్ని గురించి కూడా చర్చించవచ్చునని తెలియవచ్చింది.

బర్మా బియ్యాన్ని భారత్‌కు ఎక్కువగా ఎగుమతిచేసే విషయాన్ని గురించి కూడా శ్రీమతి ఇందిరాగాంధీ, నెవిన్‌ల మధ్య చర్చలు జరుగుతాయి.

కల్యాణ ఖని అగ్నిబాధితులకు సాయం

హైదరాబాదు, మార్చి 20

సింగరేణికాలరీ వర్కర్స్ యూనియన్, తాండూరు కోల్‌మైన్స్ లేబర్ యూనియన్‌లు సమిష్టిగా బెల్లంపల్లి వర్తకులు, పౌరుల నుంచి 39 బస్తాల బియ్యం వసూలు చేసి, మార్చి 18, 19 తేదీల్లో కల్యాణ ఖని అగ్ని ప్రమాదానికు గురయిన కుటుంబాలకు పంచారు.